# సూర్య

చిత్తూరు | తిరుపతి

బుధవారం | 14 ఫిబ్రవరి 2024 | పేజీలు 8


## జెఇఇ మెయిన్ ఫలితాలలో నారాయణ ప్రభంజనం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన 2024 జెఈఈ మెయిన్ ఫలితాలలో నారాయణ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ పర్సంటేజ్ తో ప్రభంజనం సృష్టించారని ఆ కళాశాల డీజిఎం కొండలరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ కళాశాల జేఈఈ మెయిన్ లోశ్రీవివస్వత్ 99.9, శాతం వివేకానంద రెడ్డి, దినేష్ ప్రసాద్ రెడ్డి, జస్వంత్, సాయి ప్రసన్న, చెంచు తన్మయి క్రిష్ణ, పుష్కర్ 99.8 శాతం మార్కులతో మొత్తం ఏడు మంది విద్యార్థులు కైవసం చేసుకోవడం అభినంద నీయమన్నారు.అలాగే 99 శాతం పర్సెంట్ పైన16 మంది, 98 పర్సెంట్ పైన 25 మంది, 95 పర్సంటైల్ పైన 65 మంది, 90 శాతం పర్సంట్ కు పైగా మొత్తం 125 మంది విద్యార్థులు సాధించడం గర్వకారణం అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను డీన్స్, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు అభినంది ంచారు.

థామస్ కు

## మతం, నేర చరిత్ర చిచ్చు

**రాజకీయ భవిష్యత్తు సాధ్యమేనా**



గంగాధర నెల్లూరు టిడిపి ఇంచార్జి డాక్టర్ వి ఎం థామస్ రాజకీయ భవిష్యత్తుకు మతం మార్పిడి గుదిబండలా తయారయ్యింది. నేర చరిత్ర ప్రత్యర్థుల పాలిటి వరంగా మారింది. పార్టీలో వర్గపోరు నియోజకవర్గంలో టీడీపీ గెలుపునకు ప్రతిబంధకం కానుంది.


వివరాలు 3 లో


మంత్రి పెద్దిరెడ్డి కుటుంబం కట్టడికి

## బాబు వ్యూహం

**పుంగనూరు నుంచి పోటీకి అమర్ సిద్ధం**





(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)

రానున్న ఎన్నికల్లో జిల్లాలో రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కుటుంబాన్ని కట్టడి చేయడానికి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పటిష్ఠమైన వ్యూహం రూపొందించినట్టు తెలిసింది. ఇందుకు అభ్యర్థుల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఇందుకు ఇప్పుడు పుంగనూరు ఇంచార్జిగా ఉన్న చల్లాబాబు ఉపయోగం లేదని ఇప్పటికే పలువురు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు. అలాగే చంద్రబాబు, లోకేష్ నిర్వహించిన పలు సర్వేలలో కూడా అనుకూలంగా రాలేదని తెలిసింది. ఇటీవల చల్లాబాబు మీద రౌడి షీట్ ను పోలీసులు ఓపెన్ చేశారు. కావున చల్లాబాబు నామినేషన్ వేసినా, ఎన్నికల సమయంలో పోలీసులు కట్టడిచేసే అవకాశాలు ఉన్నాయి.

కావున నియోజకవర్గానికి సుపరిచితులు అయిన అమరనాథ రెడ్డిని బరిలోకి దించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. అలాగే తెదేపా, జనసేన, భాజాపా పొత్తులో భాగంగా రాజంపేట పార్లమెంటుకు మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని రంగంలోకి దింపే అవకాశం ఉంది. ఇదే జరిగితే, పుంగనూరు, రాజంపేటలో పెద్దిరెడ్డి, మిధున్ రెడ్డికి టైట్ అవుతుందని భావిస్తున్నారు. వారిని నియోజకవర్గానికే పరిమితం చేస్తే, జిల్లాలో, కుప్పం నియిజకవర్గం మీద పెద్దిరెడ్డి దృష్టిని కేంద్రీకరించే అవకాశాలు తగ్గుతాయి.


మిగతా 2 లో


శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో శాస్త్రోక్తంగా

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం



(తిరుచానూరు, మేజర్ న్యూస్)

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఫిబ్రవరి 16వ తేదీన రథసప్తమినీ పురస్కరించుకొని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన, శుద్ధి నిర్వహించారు.అనంతరం ఉదయం 6 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. .ఆలయ అర్చకులు వేంపల్లి శ్రీనివాసులు ఏ ఈ ఓ రమేష్, వీ.జీ.వో బాలిరెడ్డి ,విజిలెన్స్ వింగ్ ఏ.వీ.ఎస్.తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లకు సొంత భవన వసతి కల్పిస్తారయ్య

**ప్రచార ఆర్భాటాలే తప్ప భవన నిర్మాణాలు పూర్తి ఎక్కడ... వసతులు లేక ఉద్యోగుల తిప్పలు**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్**

ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవన వసతి ఎన్నాళ్లకు కల్పిస్తారో తెలియడం లేదు. ప్రచార ఆర్భాటాల్లో ఉన్న శ్రద్ధ భవన నిర్మాణాలను పూర్తి చేయడంలో ఉండడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వసతులు ఉన్న సొంత భవన వసతి లేక ఉద్యోగులు, ప్రజలకు తిప్పలు తప్పడం లేదు


మిగతా 2 లో


చంద్రగిరిలో

## ఉద్రిక్తత...

వెంకటంపేట నుంచి చెత్తను...
ఎంపీడీవో ఆఫీస్ కు తరలించే ప్రయత్నం...
అడ్డుకున్న పోలీసులు
కిడ్నీ బాధితుల కోసం నిరసనకు దిగిన
బడి సుధాయాదవ్
అడ్డుకున్న పోలీసులు...
స్టేషన్ ఎదుటే ఆందోళన
ప్రాణాలు పోతున్నా ఇంత నిర్లక్ష్యమా


వివరాలు 2 లో




## నేనూ ఎర్ర జెండా నీడన పెరిగిన వాడినే

**కృతజ్ఞతలు చెప్పడం కూడా రాజకీయం చేయడమా**

**టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి**



కార్మిక, ఉద్యోగులందరూ సంతోషంగా ఉండాలనీ, బలహీనులకు న్యాయం జరగాలనే తాను టీటీడీ లోని కాంట్రాక్ట్, కార్పొరేషన్, సొసైటీ ల్లో పని చేస్తున్న ప్రతి ఉద్యోగికి న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటున్నానని చెప్పారు. ఏ చిన్న అవకాశం ఉన్నా వారి కోరికలు నెరవేరుస్తున్నానని చెప్పారు .

(తిరుపతి మేజర్ న్యూస్)


3లో..


జేఈఈ మెయిన్స్ లో

## ఆకాష్ విద్యార్థుల ప్రభంజనం




వివరాలు 2 లో

# చంద్రగిరిలో ఉద్రిక్తత...



**చంద్రగిరి , మేజర్ న్యూస్...**చంద్రగిరి ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. వెంకటంపేట సమీపంలోని చెత్తాచెదారం తీసుకొని ఎంపీడీవో కార్యాలయం వద్ద వేసి నిరసన తెలిపేందుకు రాష్ట్ర ఓబిసి ఫోరం కన్వీనర్ సుధా యాదవ్ చెత్తను తీసుకుని వస్తుండగా స్థానిక పోలీసులు మార్గం మధ్యంలో అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.చంద్రగిరిలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. కిడ్నీ బాధితుల కోసం పోరాటం చేస్తున్న రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ ను పోలీసులు అడ్డుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.గత మూడు రోజుల క్రితం రాష్ట్ర ఓబిసి ఫోరం కన్వీనర్ సుధా యాదవ్ తన అనుచరులతో కలిసి వెంకటంపేటను సందర్శించారు. అక్కడ ఉన్న చెత్తాచెదారాలను పరిశీలించి, కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారిని పరామర్శించారు. వెంటనే ఎంపీడీవో వెంకట సూర్య సాయిని కలిసి వెంకటంపేటలో కిడ్నీ బాధితుల పడుతున్న కష్టాలను వివరించారు. చనిపోయిన వారి వివరాలను తెలియజేస్తూ వినతిపత్రం సమర్పించారు. 48 గంటల్లో అక్కడి మురుగు నీరు కాలువలు శుభ్రం చేసి శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవించారు. నాలుగు రోజులు గడుస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో ఆయన మంగళవారం నిరసనకు దిగారు.వెంకటంపేటలోని కాలువ వ్యర్థాలతో చెత్తాచెదారాలను ఎంపీడీవో కార్యాలయం వద్దకు తీసుకుని వచ్చి, ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసేందుకు బయలుదేరారు. మార్గం మధ్యలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు బడి సుధాయాదవ్ కు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ప్రజల ప్రాణాలు పోతున్నా ఇంత నిర్లక్ష్యం ఏమిటని అధికారుల తీరుపై మండిపడ్డారు. ఇదే వ్యర్థాలు మీ ఇళ్లు ముందు ఉంటే మీరేం చేస్తారని ప్రశ్నించారు. ఎంపీడీవో పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న బడి సుధాయాదవ్ కు కలిసి నిరసన విరమించాలని కోరారు. అక్కడి నుంచి వెంకటంపేటకు చేరుకుని మురుగు కాల్వలను పరిశీలించారు. వెంటనే కాలువలు శుభ్రం చేయించి త్వరలో శాశ్వత పరిష్కారం చూపుతానని గ్రామస్తులకు ఎంపీడీవో హామీ ఇచ్చారు. దీంతో బడి సుధాయాదవ్ నిరసన విరమించారు. ఈ సందర్భంగా బడి సుధా యాదవ్ మాట్లాడుతూ వెంకటం పేటలో గత కొన్ని సంవత్సరాలుగా మురుగునీరు కాలువ తాగునీటితో కలిసి నీరు కలుషితమైన కారణంగా ప్రజలుఅనారోగ్యాలపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇటీవల కాలంలో కిడ్నీ సమస్యతో ఐదు మంది మృతి చెందారని మరో ముగ్గురు కిడ్నీ వ్యాధికి గురై బాధపడుతున్నారని అన్నారు. నాలుగు రోజుల క్రితం ఈ సమస్యను ఎంపీడీవో దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది అన్నారు అయినప్పటికీ అధికారులు స్పందించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి వెంకటంపేటలో ప్రజల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో వెంకటంపేట గ్రామస్తులు ఓ బి సి ఫోరం నాయకులు పాల్గొన్నారు.



## పానగల్‌లో ఇంటింటికీ
# నరేంద్రమోదీ పథకాలు కరపత్రాలు పంపిణీ



ఇంటింటికి బిజెపి కరపత్రాలు పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశాలుతో, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ సూచనలతో శ్రీకాళహస్తిలోని పానగల్ నందు ఊరందూరు రోడ్ మార్గం నుంచి రైల్వే స్టేషన్ రోడ్ వరకు ప్రతి ఇంటికి వెళ్లి నరేంద్రమోదీ అమలు చేస్తున్న పథకాలు గురించిన కరపత్రాలును భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు విస్తృతంగా పంపిణీ చేసి పార్టీ గెలుపు కోసం ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ మన ప్రధాని నరేంద్రమోదీ పేదలు, రైతులు, మహిళలు, యువత అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అవి అమలు జరుగుతున్నాయా లేదా అని వికసిత్ భార త్ సంకల్ప బస్ యాత్ర గ్రామ సభలు ద్వారా లబ్ధి దారులకు అవగాహన కల్పించారు. 2020 సం. రం నుంచి పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం కరోన సమయం నుంచి 2029 సం.రం వరకు నరేంద్రమోదీ ఉచిత రేషన్ బియ్యం పేదలకు ఇవ్వ డం జరుగుతున్నదని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీకీ మరొక్క మారు – శ్రీకాళహస్తి నియోజక వర్గంలో కోలా ఆనంద్ కీ ఒక్కసారి అవకాశం కల్పించాలని ప్రతి ఒక్కరిని కోరుతూ కమలం గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు మన్నసముద్రం చెంగల్రాయ రెడ్డి, ఓబీసీమోర్చా జిల్లా సెక్రటరీ పెద్దపాలెం రవి అచ్చారి, ఓబీసీమోర్చా పుచ్చకాయల రమేష్ యాదవ్, యువమోర్చా అధ్యక్షులు సూరా బిందు కుమార్ రాయల్, సాంబయ్యపాలెం లోకేష్ రెడ్డి, బాల, సుబ్బమ్మ, నరసమ్మ, నాగరాజు, పురుషోత్తం, విష్ణువర్ధన్ కార్యకర్తలు పాల్గొన్నారు

# జేఈఈ మెయిన్స్ లో ఆకాష్ విద్యార్థుల ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**జేఈఈ మెయిన్స్ 2024 మొదటి సెషన్ లో అత్యుత్యమ పర్సంటేజ్ తో ఆకాష్ బైజుస్ విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచి తిరుపతి ఆకాష్ బైజుస్ కు ప్రత్యేక గుర్తింపు సాధించారని ఆకాష్ బైజుస్ విద్యాసంస్థల తిరుపతి శాఖ సీనియర్ అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ విజయ్ కుమార్, రీజనల్ సేల్స్ హెడ్ ఎం భరత్ కుమార్ తెలిపారు. ప్రథమ స్థానంలో విద్యార్థులను అవినందిస్తూ మంగళవారం న్యూ బాలాజీ ఆకాష్ బైజుస్ విద్యాసంస్థలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆకాష్ విద్యాసంస్థలకు చెందిన రిషి శేఖర్ శుక్ల 300కి 300 మార్కులు సంపాదించి 100% పర్సంటైల్ సాధించి తెలుగు రాష్ట్రాలలో ఆకాష్ పేరును చిరస్థాయిగా నిలిపారని వెల్లడించారు. తిరుపతి బ్రాంచ్ నుంచి ఆర్ రిత్విక్ 99.34, కే జై చంద్రారెడ్డి 99.11, ఎం శివ చరణ్ 98.69 పర్సంటేజ్ ను సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. తిరుపతి నుంచి 20 మందికి పైగా విద్యార్థులు 91 శాతానికి పైబడి పర్సంటేజ్ సాధించి తమ ప్రతిభను కనబరిచారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేళతాళాలతో భాజ భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించి విద్యార్థుల ఉత్సాహాన్ని నింపి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ హెడ్ మోద నరసింహులు, బ్రాంచ్ ఇంజనీరింగ్ అకాడమీ హెడ్ శ్రీరామ రమేష్, తిరుపతి గీతం విద్యాసంస్థల చైర్మన్ తమ్మినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని వారిని అభినందించారు. శత శాతం ఫలితాలు సాధించిన రిషి శుక్లా ను ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీస్ లిమిటెడ్ రీజినల్ డైరెక్టర్ ధీరజ్ మిశ్రా సత్కరించి మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ లో తమ విద్యార్థుల అత్యంత ప్రతిభను కనబరిచి తమ ప్రాభవం చాటుకున్నారని తెలిపారు. పద్ధతితో విద్యను అందించే సంస్థగా ఆకాష్ బైజుస్, నీట్ సహా అనేక పోటీ పరీక్షలలో జాతీయస్థాయి ర్యాంకులను సాధించడంలో ముందంజలో ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు.

# అభ్యర్థుల ఎంపికలో ఆచి తూచి అడుగులు

మొదటి పేజీ తరువాయి....

కావున జిల్లాలో తెదేపా విజయకేతనం ఎగురవేయాలని వ్యూహరచన చేసినట్లు తెదేపా వర్గాలు తెలిపాయి. పుంగనూరు నియోజక వర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిపై మాజీ మంత్రి ఎన్ అమరనాద రెడ్డిని పోటీ పెట్టాలని చూస్తున్నారు. ఇక్కడ 2009 నుంచి వరుసగా మూడు సార్లు గెలిచి రామచంద్రా రెడ్డి హ్యాట్రిక్ సాధించారు. పాత నియోజక వర్గంలో అమరనాద రెడ్డి రెండు సార్లు, ఆయన తండ్రి మూడు సార్లు ఎమ్మెల్యే అయ్యారు. కాబట్టి అమరనాద రెడ్డిని పోటీ పెడితే పెద్దిరెడ్డిని ఓడించే అవకాశం ఉందని బాబు ఆలోచనగా చెపుతున్నారు. ఒక వేళ ఓడిపోయినా ఎమ్మెల్సీ ఇచ్చి పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి ఇస్తారని అంటున్నారు. కాగా రాజంపేట లోక్ సభ స్థానం బిజెపికి కేటాయించి మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని పోటీ పెట్టాలని చూస్తున్నారు. ఇక్కడ రామచంద్రా రెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి 2014, 2019లో ఎంపిగా ఎన్నికయ్యారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థి సాయి ప్రతాప్ గెలిచారు. ఇక్కడ కిరణ్ కుమార్ రెడ్డి గెలిస్తే కేంద్ర మంత్రి అయ్యే అవకాశం ఉంది. కిరణ్ కుమార్ రెడ్డి మూడేళ్లు ముఖ్య మంత్రిగా, నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారు. తొలినుంచి కిరణ్ కు, పెద్దిరెడ్డి కి పడదు. తన చిరకాల ప్రత్యర్థి అయిన రామచంద్రా కుమారునిపై వారి ప్రత్యర్థి అయిన కిరణ్ కుమార్ రెడ్డిని పోటీ పెడితే గట్టి పోటీ ఉంటుందని భావిస్తున్నారు. అలాగే తంబళ్లపల్లెలో రామచంద్రా రెడ్డి తమ్ముడు ద్వారకనాథ రెడ్డి రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డిని పోటీ చేయించాలని భావిస్తున్నట్టు తెలిసింది. ఇక్కడ 2009లో ప్రవీణ్ కుమార్ రెడ్డి, 2014లో జి శంకర్ టిడిపి టికెట్టుపై గెలిచారు. 2019లో ద్వారకనాథ రెడ్డి గెలిచారు. రామచంద్రా రెడ్డి, ఆయన కుమారుడు, తమ్మునిపై గట్టి అభ్యర్థులను పోటీ పెడితే వారిని ఆయా నియోజక వర్గాలకే పరిమితం చేయవచ్చని భావిస్తున్నారు. కాగా రాజంపేట నియోజక వర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. అన్ని చోట్ల వైసిపి వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు. ఇందులో కోడూరు ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించారు. రాజంపేట, రాయచోటి, తంబళ్లపల్లె, మదనపల్లె, పీలేరు, పుంగనూరు జనరల్ స్థానాలు. అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలలో ఆచి తూచి అభ్యర్థులను పెట్టాలని చూస్తున్నారు.

## నేనూ ఎర్ర జెండా నీడన పెరిగిన వాడినే

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)...** నా అధికారం పేదలకు మేలు చేయడానికే ననీ, తాను కూడా ఎర్ర జెండా నీడనపెరిగిన వాడినేనని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేశారు. 38 నెలలపాటు నిరాహార దీక్షలు చేసిన తమ సమస్యలు పరిష్కరించి తాము కోరిన దానికన్నా ఎక్కువ జీతం పెంచిన భూమన కరుణాకర రెడ్డి ని టీటీడీ అటవీ కార్మికులు మంగళవారం ఉదయం సన్మానించి కృత్షతలు తెలిపారు. ఈ సందర్భంగా కరుణాకర రెడ్డి మాట్లాడుతూ, కార్మిక, ఉద్యోగులందరూ సంతోషంగా ఉండాలనీ, బలహీనులకు న్యాయం జరగాలనే తాను టీటీడీ లోని కాంట్రాక్ట్, కార్పొరేషన్, సొసైటీ ల్లో పని చేస్తున్న ప్రతి ఉద్యోగికి న్యాయం చేసేలా నిర్ణయాలు తీసుకుంటున్నానని చెప్పారు. ఏ చిన్న అవకాశం ఉన్నా వారి కోరికలు నెరవేరుస్తున్నానని చెప్పారు . తాను కేవలం ఓట్లకోసం ఈ పనులు చేయడం లేదని, సామాన్యులకు మేలు చేయడమే నా సిద్ధాంతమని ఆయన చెప్పారు. పేద వారి కోసం నిస్వార్థంగా పోరాడే వారి మీద కూడా రాజకీయ బురద చల్లడం మంచిది కాదన్నారు. కమ్యూనిస్టులతో తనకు భావ స్వారూప్యం ఉన్నందు వల్లే కొన్ని అంశాల్లో వారితో కలసి పని చేస్తున్నామన్నారు. ఈ మాత్రానికే వారి మీద బురద చల్లడం మంచిది కాదన్నారు. తన దృష్టికి వచ్చిన టీటీడీ డేటా ఎంట్రీ ఆపరేటర్లు, గోశాల కార్మికులు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు, సెక్యూరిటీ సిబ్బంది సమస్యలపై అధికారులతో చర్చించి వీలైనన్ని పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఇలాంటి రాతలకు భయపడం : సి పి ఎం నాయకుడు కందారపు మురళి స్థానిక శాసన సభ్యుడు భూమన కరుణాకర రెడ్డి టీటీడీ చైర్మన్ అయ్యాకే ఉద్యోగ, కార్మిక సమస్యలు వేగంగా పరిష్కారం అవుతున్నాయని సిపిఎం నాయకుడు కందారపు మురళి చెప్పారు. 38 నెలలుగా నిరాహార దీక్షలు చేస్తున్న టీటీడీ అటవీ కార్మికుల టైమ్స్కేల్ ఇతర సమస్యలు ఇక పరిష్కారం కావనుకున్న సమయంలో భూమన కరుణాకర రెడ్డి, భూమన అభినయ్ రెడ్డి చొరవ వల్ల వారు అడిగిన దానికన్నా ఎక్కువ జీతం, సదుపాయాలూ లభించాయన్నారు .పారిశుధ్య కార్మికులు, పోటు కార్మికులు, కల్యాణ కట్ట క్షురకులు ఇలా అనేక మంది తరపున తాము పోరాటాలు చేస్తే కరుణాకర రెడ్డి వాటిని పరిష్కరించారన్నారు. మేలు చేసిన కరుణాకర రెడ్డి కి కృత్షతలు చెప్పడం నేరమా? ఇది రాజకీయమా? మేము అధికార పక్షం అని వార్తలు రాస్తారా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిని తాము లెక్కలోకే తీసుకోమని, భయపడే ప్రసక్తి అసలే లేదని స్పష్టం చేశారు. సిపి ఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, టీటీడీ లోని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్నాళ్లకు సొంత భవన వసతి కల్పిస్తారయ్యా

. ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెదురు కుప్పం మండలం పచ్చికాపలం గ్రామ సచివాలయం భవన నిర్మాణం కు ఉన్న భవనంపై మరో అంతస్తు నిర్మాణానికి 25 లక్షలు మంజూరు చేశారు. అదేవిధంగా రైతు భరోసా కేంద్రం భవన నిర్మాణానికి 21.8 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఏళ్లు గడుస్తున్నాయి. కానీ భవన నిర్మాణాలు మాత్రం పూర్తికాలేదు. దీంతో గ్రామ సచివాలయం ఉద్యోగులకు, ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. భవన నిర్మాణాలను పూర్తి చేయడంలో యంత్రాంగం చొరవ చూపడం లేదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో ఆర్ బి కే నిర్వహణ భారంగా మారిందని చెప్పవచ్చు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని భవన నిర్మాణాలను పూర్తి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు. రెండు నెలలు పూర్తి చేయిస్తాం–మురళి, ఏ ఈ ఈ, పంచాయతీరాజ్ శాఖ వెదురుకుప్పం వెదురుకుప్పం లోని పచ్చికాపలం ఆర్ బి కే, గ్రామ సచివాలయ భవన నిర్మాణాల పనులను రెండు నెలల్లో పూర్తి చేయిస్తాం. భవన నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తికాని మాట నిజమే. వీలైనంత త్వరలో పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటాం.

## 15న కార్వేటి నగరంలో జయహో బీసి కార్యక్రమం జయప్రదం చేయండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్ర బి.సి.సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర సూచనల మేరకు గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ సూచనలమేరకు చిత్తూరు పార్లమెంట్ బి.సి.సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి సూచనల మేరకు గురు వారం ఉదయం 10 గంటలకు తెలుగు దేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి హిందూ ముస్లిం కల్యాణ మండపం నందు “జయహో బీసీల సంఘ సమావేశం జరుగును.కావున గంగాధర నెల్లూరు నియోజక వర్గం ఆరు మండలాల అధ్యక్షులు, ఆరు మండలాల బీసీల సంఘ అధ్యక్షులు మరియు రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ,మండలం,క్లస్టర్ ఇంఛార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు,సెక్షన్ ఇంచార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు అందరూ హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్షనుద సద్వినియోగం చేసుకోవాలి



మందులను పంపిణీ చేస్తున్న ఈవోపీఆర్డి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్**:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షణను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెదురుకుప్పం ఈవోపీఆర్డి పురుషోత్తం కోరారు. మంగళవారం మండలంలోని కొమరగుంట సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పిఓపిఆర్డి మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలన్న దృక్పథంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష పథకాలను ప్రవేశపెట్టి వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. ప్రజలు ఉచితంగా వైద్య సేవలు అందుకొని ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పచ్చికాపలం వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ, డి డి ఓ కుమార్, కొమరగుంట సచివాలయం కన్వీనర్ జగదీష్ రెడ్డి, వాలంటీరు ఝాన్సీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లిని దర్శించుకున్న టీటీడీ చైర్మన్



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్**:శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లిని మంగళవారం టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి దర్శించు కున్నారు. చైర్మన్‌తో పాటు ఆలయం వద్దకు చేరుకున్న మేయర్ డాక్టర్ శిరీష ఉపమేయర్ ముద్ర నారాయణలకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న వారికి అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు.

## పల్లెకి పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్**:కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లెకు పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ కోరారు. మండలంలోని బొమ్మేపల్లి పంచాయతీలోని గ్రామాల్లో మంగళవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టి అమలుపరుస్తున్న కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించాలని పల్లెకి పోదాం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న శేషాద్రి కుమార్

బాగా చదవాలి...

# తల్లిదండ్రులు గర్వపడేలా ఎదగాలి..

**జగనన్న స్పూర్తి, ఎమ్మెల్యే చెవిరెడ్డి ఆశీస్సులతో పుస్తకాలు పంపిణీ.,**

**రామచంద్రపురం మండలంలో నోట్ పుస్తకాలు పంపిణీ,**

**రామచంద్రపురం,మేజర్ న్యూస్**...బాగా చదవాలి... చదువుకున్న తెలివితో మంచి ఉద్యోగం చేతబట్టి సమాజానికి మంచి చేస్తు కన్నతల్లిదండ్రుల గర్వపడేలా ఎదగాలి.. అప్పుడే చదివిన చదువుకు సార్ధకం చేకూరుతుంది. అంటూ తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోదరులు చెవిరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. రామచంద్రపురం మండల పరిధిలోని నెత్త కుప్పం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనుపల్లి పంచాయతీలో గల జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్, గోకులాపురం ఎంపీపీ స్కూల్ నుత్తుకుంటపల్లి ఎంపీపీ స్కూల్, బొప్పరాజు పల్లి ఎంపీపీ స్కూల్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు"పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పంపిణీ చేశారు. రైటింగ్ ఫ్యాట్స్, బ్రెయిన్ ఎక్సర్ సైజ్ ఫజిల్ షీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గం వ్యాప్తంగా 395 పాఠశాలల్లో 23,150 మంది విద్యార్థులకు పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యారంగంలో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా తీసుకుని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆశీస్సులతో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అధ్యక్షతన ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్టు చెవిరెడ్డి దినేష్ రెడ్డి తెలిపారు. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు పరీక్షలు ప్రారంభమవుతున్న తరుణంలో నోట్ పుస్తకాలు పంపిణీ



ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో పిల్లలు, వారు తల్లిదండ్రులు బాధ్యతగా హాజరవడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏవి బ్రహ్మానందరెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాని భాను కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, నెత్త కుప్పం వైఎస్ఆర్ సీపీ డివిజనల్ అధ్యక్షులు తాటి రెడ్డి వెంకట్ రెడ్డి, దొరస్వామి రెడ్డి, కొర్లకుంట సిద్ధారెడ్డి, సాయి శశి కాంత్ రాయల్, తాతిరెడ్డి త్రిపురాంతకం రెడ్డి, కేశవారెడ్డి, రూప్ చంద్రారెడ్డి, తదితర నాయకులు ఉపాధ్యాయ బృందంలో పాల్గొని విద్యార్థులకు కిట్లు అందజేయడం జరిగిందన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవా రం ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు రాహుకాలం పూజలు కుంకుమార్చ నలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీని ఆదరించండి,హస్తం గుర్తుకు ఓటెయ్యండి

**- వరదయ్యపాలెం మీడియా సమావేశంలో సత్యవేడు ఎమ్మెల్యే టికెట్ ఆశావహుడు శిఖామణి చెల్లదురై**

**- స్థానికులకే టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్**

**- సత్యవేడు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేస్తానన్న చెల్లదురై**

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**వరదయ్యపాలెం మండలం కేంద్రం నందు కాంగ్రెస్ పార్టీ సత్యవేడు ఎమ్మెల్యే టికెట్ ఆశావహుడు శిఖామణి చెల్లదురై మీడియా సమావేశంనిర్వహించారు.సత్యవేడు నుండి రాజు, కేవీబీపురం నుండి బత్తెయ్య,బిఎన్ కండ్రిగ నుండి రవి నాయుడు,వరదయ్యపాలెం నుండి కడివేటు రమణయ్య, కాతారి కృష్ణయ్య,యన్నం లోకనాదం,సుబ్బారావు, పిచ్చటూరు నుండి ప్రకాష్,భూపాల్ తదితర కాంగ్రెస్ నాయకులు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా శిఖామణి చెల్లదురై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం గట్టిగా ప్రయత్నం చేస్తున్నానని,తనకు తప్పకుండా టికెట్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు.గతంలో కూడా సత్యవేడు టికెట్ కోసం గట్టిగా ప్రయత్నం చేశానని,చివరి నిమషంలో పెనుబాల చంద్రశేఖర్ కు కాంగ్రెస్ పార్టీ సత్యవేడు టికెట్ కేటాయించినదని,ఐనా తాను కాంగ్రెస్ పార్టీతోనే అంటిపెట్టుకుని ఉన్నానని తెలిపారు.తాను సానికుడిగా ఉన్నందున,తనకు నియోజకవర్గంలోని సమస్యల పట్ల అవగాహన ఉందన్నారు.సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తానని,సేవా కార్యక్రమాలలో నిత్యం ఉంటానని, చెల్లదురై గురించి నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసునని పేర్కొన్నారు.తాను 1999 జూన్ 03 నుండి 38 మంది పేద విద్యార్థులకు చైల్డ్



హోమ్ ద్వారా సేవలు ప్రారంభించి,4000 మందికి పైగా సేవలు అందిస్తూన్నానని,24 సంవత్సరాలనుండి ఈ సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని ఆయన అన్నారు .విద్యార్థులు, యువత, నిరుద్యోగుల కొఱకు ప్రత్యేక శ్రద్ద వహించి వారి అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా వయో వృద్దుల కొఱకు ప్రత్యేక సేవాకార్యక్రమాలు చేపడుతానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించండి, హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సుదీర్ఘ చరిత్ర గలిగిన కాంగ్రెస్ పార్టీ విశాల భావాలను ప్రజలు గమనించాలని కోరారు. స్వార్ధ ప్రయోజనం వీడి ప్రజలకు సేవచేసే కోణంలో మాత్రమే తాను ఎమ్మెల్యే అభ్యర్థి అశావహునిగా ఉన్న విషయం ప్రజలకు మరొమారు గుర్తు చేశారు.

## థామస్ కు మతం, నేర చరిత్ర చిచ్చు

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**... గంగాధర నెల్లూరు టిడిపి ఇంచార్జి డాక్టర్ వి ఎం థామస్ రాజకీయ భవిష్యత్తుకు మతం మార్పిడి గుదిబండలా తయారయ్యింది. నేర చరిత్ర ప్రత్యర్థుల పాలిటి వరంగా మారింది. పార్టీలో వర్గపోరు నియోజకవర్గంలో టీడీపీ గెలుపునకు ప్రతిబంధకం కానుంది. వీటి ఫలితంగా థామస్ అభ్యర్థిత్వం ప్రశ్నార్థకంగా తయారయ్యింది. ఆయన బలాలు అన్నుకున్నవే బలహీనతలుగా పరిణమిసున్నాయి. వీటి ఆధారంగా థామస్ ను రాజకీయంగా కట్టడి చేయాలని, రానున్న ఎన్నికలలో వాటి ఆధారంగా లబ్ధి పొందాలని వైసిపి నాయకులు వ్యూహరచన చేస్తున్నారు. ఇవి ఫలిస్తే నియోజకవర్గంలో మరోసారి పోటి లేకుండా వైసీపీ జెండాను ఎగురవేయలని సిద్ధం అవుతున్నారు. అలా ఫలించని పక్షంలో ఎన్నికను హిందూ వర్సెస్ క్రిస్టియన్ గా తీసుకురావాలని పథక రచన చేస్తున్నారు. అలాగే థామస్ నేరచరిత్రను కరపత్రాలుగా ముద్రించి పంచిపెట్టాలని భావిస్తున్నారు.కార్వేటినగరం మండలం అల్లాగుంటకు చెందిన ఆయన బయో టెక్నాలజీ లో డాక్టరేట్ చేసి, చెన్నైలో సంతాన సాఫల్య కేంద్రం నడుపుతున్నారు. రెండేళ్ల క్రితం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు స్థానికులను కాదని థామస్ ను ఇంచార్జిగా నియమించారు. అప్పటి నుంచి ఆయన పలు రాజకీయ సమస్యలు, విమర్శలు ఎదుర్కుంటున్నారు. ఆయన రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు మాట విని పలువురిని దూరం చేసుకున్నారు. నియోజక వర్గంలో బలమైన బంధువర్గం ఉన్న రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి నియోజక వర్గానికే రావడం లేదు. మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముదాల శ్రీహరి, కార్వేటినగరం మాజీ వైస్ ఎంపిపి, పాలసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర, గ్యాస్ రవి తదితరులు వ్యతిరేకిస్తున్నారు. పెనుమూరు మండలంలో ఒక వర్గం నేతలు నారాయణ స్వామికి లోపాయకారిగా సహకారాన్ని అందిస్తున్నారు.

**గుదిబండలా మారిన మతం** ...నియోజక వర్గంలో ఎస్సీ సామాజి వర్గంలో రెడ్లు అధికంగా ఉన్నారు. వీరితో పాటు క్రైస్తవ మతం తీసుకున్న దళితులు ఎక్కువగా ఉన్నారు. ఈ వర్గాలను ఆకట్టుకునేందుకు ఆయన తాను క్రైస్తవ మతం తీసుకున్నానని, తన భార్య రెడ్డి అని ఇటీవల పాలసముద్రంలో చెప్పారు. ఇలా మతం మారిన థామస్ కు రిజర్వేషన్ వర్తించదని సామాజిక కార్యకర్త ఎం ఎస్ రెడ్డి తెలిపారు. పెనుమూరు మండలం గొడుగుమానుపల్లెలో జరిగిన టిడిపిసదస్సులో కొందరు లేచి ఆయన క్రైస్తవ మతం తీసుకున్న విషయం గూర్చిప్రశ్నించారు. దీనితో భయపడిన థామస్ జవాబు చెప్పకుండా మైక్ అపు చేసి కూర్చున్నారు. మాజీ మంత్రి అమరనాద రెడ్డి థామస్ ను జవాబు చెప్పకుండా కూర్చో పెట్టారు. తరువాత వివరణ ఇవ్వడం మాని సాక్షిని విమర్శించారు. ఇదిలా ఉండగా ఉప ముఖ్య మంత్రి నారాయణ స్వామి వర్గం ఆయన మతం మారిన రికార్డులు సేకరించి భద్రం చేసుకునే పనిలో ఉన్నారు. ఎన్నికల సమయంలో ఆ రికార్డులు సమర్పించి ఆయన నామినేషన్ చెల్లకుండా చేయాలని చూస్తున్నారు.

**నేర చరిత్రపై ప్రత్యర్థుల ఆరా**..గతంలో థామస్ తమ ఆసుపత్రిలో పని చేసి మానేసిన డాక్టర్ ఎస్ రమ్యపై ఆయన 2017లో హత్యా ప్రయత్నం చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఆయనతో సహా మరో ఐదుగురు అరెస్టు అరెస్టు అయ్యారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ కేసు వివరాలు సేకరించడానికి వైసిపి నేతలు ప్రయత్నం చేస్తున్నారు. 2017లో మహిళా వైద్యురాలు ఎస్. రమ్యపైపై హత్యాయత్నానికి పాల్పడ్డారనే ఆరోపణలపై డాక్టర్ థామస్ తో పాటు మరో ఐదుగురిని పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఒక రోజు రాత్రి 10 గంటల సమయంలో పెరంబూర్‌లోని పటేల్ రోడ్డులోని ఆమె అపార్ట్‌మెంట్ వెలుపల బురఖా ధరించి వచ్చిన ఓ వ్యక్తి రమ్యపై కత్తితో దాడి చేశాడు. ఆమె కేకలు విన్న కుటుంబ సభ్యులు ఆమెను రక్షించి ఆసుపత్రికి తరలించారు. బాధితురాలితో విచారణ ప్రారంభించిన సెంబియం పోలీసులు, ఆ మహిళా డాక్టర్‌కు చెన్నై ఫెర్టిలిటీ సెంటర్ ఛైర్మన్ డాక్టర్ వీఎం థామస్ నుంచి బెదిరింపు కాల్స్ రావడం మినహా ఆమెకు ఎలాంటి శత్రుత్వం లేదని గుర్తించారు. రమ్య మూడేళ్లుగా నెల్సన్ మాణికం రోడ్‌లోని డాక్టర్ థామస్ హాస్పిటల్‌లో ఉద్యోగం చేస్తున్నట్టు పోలీసుల విచారణలో తేలింది. రమ్య తన ఉద్యోగానికి రాజీనామా చేసి, అరుంబాక్కమ్ లోని జై నగర్‌లో ఉన్న మరొక ఫెర్టిలిటీ క్లినిక్‌లో భాగస్వామిగా చేరారు. తన సెంటర్ నుండి ఆమె పనిచేస్తున్న ఆసుపత్రికి రోగులను తీసుకుని వెళుతున్నారని థామస్ అనుమానించారు.

అతను ఆమెకు చాలాసార్లు కాల్స్ చేశాడు, మొదట అభ్యర్థించాడు, తర్వాత మళ్లీ తన సెంటర్‌లో చేరాలని డిమాండ్ చేశాడు, దానికి ఆమె నిరాకరించింది. థామస్ తన మేనేజర్ యోనా సహాయంతో గూండాలను నియమించుకుని ఆమెను హత్య చేయాలనే ఉద్దేశ్యంతో దాడి చేసాడని అప్పటిలో పోలీసు అధికారి తెలిపారు. సెంబియం పోలీసులు థామస్,యోనా, ముగిలన్, సత్యకళ, పళనిసామిని మరొకరిని అరెస్టు చేశారు. తరువాత కేసు ఏమయ్యిందో అన్న విషయం పై ఆరా తీస్తున్నారు. అలాగే ఆయనపై ఇంకేమైనా కేసులు ఉన్నాయేమో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఇదిలా ఉండగా పొత్తులో భాగంగా ఈ స్థానంలో పోటీ చేయాలని జనసేన ఇంచార్జి డాక్టర్ పొన్న యుగంధర్ ప్రయత్నం చేస్తున్నారు. కొందరు టిడిపి నేతలు కూడా అందుకు సహకారం అందిస్తున్నారని తెలిసింది



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

### దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవాలయంలో ముఖ ద్వారం, వంటశాల, భరద్వాజ తీర్థంలో సమెంట్ రోడ్డు, ముత్యాలమ్మ కళ్యాణ మండపం, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈఓ కె ఎస్ రామారావు ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగాదేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయం శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవాలయంలో ముఖద్వారము, వంటశాల, భరద్వాజ తీర్థం నుండి లోబావి వరకు సిమెంటు రోడ్డు, అదేవిధంగా ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపం సుమారు రెండు కోట నిధులతో ఆధునికరణ చేసి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఈరోజు ప్రారంభం చేశారని తెలిపారు. అదేవిధంగా శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపాన్ని పూర్తిగా ఆధునికరణ చేసి కళ్యాణ మండపంలో ఏసీలు ఏర్పాటు చేశామని తెలిపారు. స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తుల కోసం భరద్వాజ తీర్థం నుండి లోబావికి సిమెంట్ రోడ్డును కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన నీలకంటేశ్వర స్వామి ఆలయంలో ఆలయానికి ముఖద్వారం మరియు స్వామివారికి నైవేద్యం తయారు చేసే దానికి వంటశాలలో ఇప్పుడు ఏర్పాటు చేసి ఈరోజు ప్రారంభోత్సవం చేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు మున్నా రాయల్,బుల్లెట్ జయశ్యామ్, మహిధర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రమాప్రభ, కొండూరు సునీత, లక్ష్మి, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు చింతామణి పాండు, శ్రీదేవి దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్నమ్మ, డి ఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ వేణుగోపాల్ రెడ్డి, పవన్, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, సూర్య ప్రసాద్, మరియు పట్టణ ప్రముఖులు పగడాల రాజు, కంట ఉదయ్ కుమార్, కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, రవి, వెంకటరమణ నాయుడు, లక్ష్మీపతి,ముత్యాల కృష్ణ, ధన, కళ్యాణ్, సునీత సింగ్, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించాలి

### విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు...జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ



**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**... రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా రోడ్డు భద్రత కమిటీ చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కొనసాగుతున్న నేపథ్యంలో స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ గారు రవాణా శాఖ అధికారులు, ఆర్%ఉ%బి అధికారులు, నేషనల్ హై వే అధికారులు మరియు వైద్య శాఖ తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారికి ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో లైట్లు అమర్చాలని, సీసీ కెమెరాలు అమర్చాలని అన్నారు. రవాణా శాఖ, పోలీసు శాఖ రోడ్డు ప్రమాదాలు జరగకుండా అనుక్షణం నిఘా ఉంచాలన్నారు. యాక్సిడెంట్ జరిగిన వ్యక్తుల సమాచారాన్ని హెల్త్ డిపార్ట్మెంట్ వారు ఐ రాడ్ వెబ్సైట్ నందు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ప్రతి మనిషి కూడా తనకు కానీ తన కుటుంబ సభ్యులకు కానీ ప్రమాదం జరిగితే ఏ విధంగా బాధపడతారో ప్రజలకు ఎవరికి జరిగినా కూడా అదే విధంగా బాధ్యతతో ఆలోచించి వారి ప్రాణాలను కాపాడాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని ఒకవేళ జరిగిన తరుణంలో వైద్యశాఖ, పోలీసు శాఖ వారిని బ్రతికించడానికి చర్యలు ఉండాలని తెలిపారు. గుడ్ సమారిటన్ ( ప్రమాదం జరిగినప్పుడు దగ్గరగా ఉన్న వ్యక్తి ప్రమాదం జరిగిన గంట లోపు (గోల్డెన్ అవర్ లోపు) వ్యక్తిని ఆసుపత్రికి తరలించెలా చర్యలు చేపట్టి కాపాడితే అతనికి ప్రశంసా పత్రంతో పాటు రూ . 5000 నగదు బహుమానం ఉంటుందని, ఈ అంశాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని అన్నారు. డ్రైవర్ విశ్రాంతి స్థలాలు మరియు ఆటోమేటెడ్ టెస్టింగ్ డ్రైవింగ్ కొరకు స్థలాలను గుర్తించాలని రెవెన్యూ డిపార్ట్మెంట్ వారికి ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో సంబంధిత శాఖలు అలసత్వం వహిస్తే అట్టివారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖాధికారి ఆదినారాయణ రెడ్డి,, రాష్ట్ర రవాణా శాఖ కమిటీ మెంబర్ ఎం.సునీల్ చక్రవర్తి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం, జిల్లా వైద్యశాఖాధికారి డా.ఎం శ్రీహరి, ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దాం

### తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వెల్లడి

### వేపుల బైలు గ్రామం ముటుకుపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు టిడిపిలో చేరిక

### నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రాకతో బ్రహ్మారథం పట్టిన వేపులు బైలు గ్రామస్తులు



**కల్లూరు, మేజర్‌న్యూస్:**రాష్ట్రంలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేయాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారము వేపులు బయలు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి నల్లారి కుటుంబం నియోజకవర్గాలు చేసిన అభివృద్ధి ని వివరిస్తూ తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆయన ప్రజలను కోరారు. రవికుమార్ ఆధ్వర్యంలో 50 కుటుంబాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుడు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న ప్రతి ఒక్కరికి టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో నల్లారి కుటుంబం అధికారంలో ఉన్నప్పుడు గ్రామాల్లో చేసిన అభివృద్ధిని వివరించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శాండు, వైన్ ,భూకబ్జాలతో వేల కోట్లు దోచుకోవటం జరిగిందని ఆరోపించారు. అంకయ్య నాయుడు, రాజా నాయుడు, రవికుమార్ ఆధ్వర్యంలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటపల్లి బాబు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై చర్చిలో ప్రమాణానికి సిద్ధమా...?



### డిప్యూటీ సి ఎం పై వై సి పి ధ్వజం

**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**... ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం నారాయణస్వామిని విమర్శించే అర్హత టిడిపి డాక్టర్ థామస్ కి లేదని చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి దూది మోహన్ అన్నారు. మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ రాజకీయంలో థామస్ కి ఏమి అర్హత ఉందని నారాయణ స్వామి ని విమర్శి స్తు న్నారు. నోరు ఉంది కదా అని మరోసారి స్వామి పై విమర్శ లు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.అవినీతి మచ్చలేని నాయకుడు మా నారాయణ స్వామి గారు, జీడీ నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధిలో 30 సంవత్సరాలుగా ఎవరు చేయని అభివృద్ధి చేసిన ఘనత మా అధినేత నారా యణస్వామిది అలాంటి నాయకుని పై విమర్శలు గుప్పిం చడం సబబు కాదు అన్నారు.మన పెనుమూరు మండ లంలో 50 పడకల ఆసుపత్రి, బస్టాండ్ కాంప్లెక్స్, టీటీడీ క ళ్యాణమండపం టిడిపి నాయకులకు కనబడడం లేదా అని ప్రశ్నించారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో అభి వృద్ధి జరగలేదు అని నీవు చర్చిలో ప్రమాణం చేయడానికి సిద్ధమా...? మా జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి జరిగింది అని ఆధారాలతో సహా మేము నిరూపించగలము, మీరు సిద్ధమా అని ప్రశ్నించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఏమి అభివృద్ధి జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు.మీడియా సమావేశంలో మునీంద్ర, మనోహర్, దాము, నీలం పండరీనాథ్, మురళి, రవి ,మహేష్, రామయ్య తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## క్షుణ్ణంగా ఓటరు నమోదు, సవరణల దరఖాస్తు పరిశీలన

### ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ



**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:**ఓటరు నమోదు, సవరణల కోసం అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, బీఎల్వోలు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా విచారణ చేపట్టాలని ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో చిత్తూరు అర్బన్ పరిధిలోని బిఎల్వోలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. తుది ఓటర్ల జాబితా విడుదలైన తర్వాత స్వీకరించిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. కొత్తగా ఓటర్ నమోదుకు అందిన ఫారం-6, పారం-7, ఫారం -8, 8ఎ లను బిఎల్వోలు కచ్చితంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. తగిన ధ్రువీకరణ పత్రాలు, సంతకాలు తీసుకొని ఆమోదం, తిరస్కరణ కోసం సూపర్వైజర్ అధికారులకు సమర్పించాలన్నారు. బిఎల్వోలు సిద్ధం చేసిన దరఖాస్తులను సూపర్వైజర్ అధికారులు జాగ్రత్తగా తనిఖీ చేయాలన్నారు. ఆమోదం, తిరస్కరణ దరఖాస్తులను ఏలాంటి పొరపాట్లు లేకుండా అప్లోడ్ చేయాలన్నారు. ఫోటోల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు కృషి చేయాలన్నారు. కార్య క్రమంలో సీఎంఎం గోపి, ఏసిపీ రామకృష్ణుడు, ఎంహెచ్వో డా. లోకేష్, సూపర్వైజర్ అధికారులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన రాష్ట్ర బృందం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మండలంలో గల పద్మ సరస్సు తూర్పు హరిజనవాడ అంగన్వాడి కేంద్రాలను రాష్ట్ర విద్యాశాఖ బృందం తనిఖీకి నిర్వహించారు. ఈ సందర్శనలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో గల వస్తువులను వసతులను పిల్లల సంఖ్యను పిల్లల సామర్థ్యాలను పరిశీలించారు. తదుపరి ఎఫ్ ఎల్ ఎన్ కన్సల్టెంట్ బాలకృష్ణ మరియు ప్రథం ప్రతినిధి గీతా పద్మ సరస్సు అంగన్వాడి కేంద్రంను ఆదర్శ ఫౌండేషన్ స్కూల్ గా ఎన్నిక చేశారు. భవిష్యత్తులో ఈ ఆదర్శ ఫౌండేషన్ స్కూల్ కు అనేక వసతులు ప్రభుత్వం కల్పిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సీఎంఓ జయప్రకాష్ డైట్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మండల విద్యాశాఖ అధికారులు విజయకుమార్, మనోజ్ కుమార్ సిడిపిఓ పద్మ సునంద, డైట్ సీనియర్ లెక్చరర్ ప్రభాకర్ రాజు ఉపాధ్యాయులు సిబ్బంది సిఆర్పిలు పాల్గొన్నారు.

## టీటీడీ విద్యాసంస్థల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి...జేఈవో

**తిరుపతి మేజర్ న్యూస్...** టీటీడీ జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు కార్యాచరణ రూపొందించాలని జేఈవో వీరబ్రహ్మం ఆదేశించారు. టీటీడీ పరిపాలన భవనంలో విద్యాసంస్థలపై మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబ్రహ్మం మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించడం ద్వారా లభించే విద్యావకాశాల గురించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. డీఈవో డాక్టర్ భాస్కర్ రెడ్డి కి చాలా అనుభవం ఉందని, ఆయన సూచనలతో విద్యాసంస్థలను అభివృద్ధికి పని చేయాలని కోరారు. అదేవిధంగా జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో కూడా జేఈవో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.

## 15న నిర్వహించాల్సిన జాబ్ మేళా 20వ తేదీకి మార్పు

### - జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఈ నెల 20న శ్రీ వేంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, ఆర్ వి యస్ నగర్, చిత్తూరు నందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రీజినల్ మెగా జాబ్ మేళాను ఈ నెల 15న విజ్ఞాన సుధ కళాశాలలో నిర్వహించాల్సి ఉండగా మార్పుచేస్తూ ఈ నెల 20న వేంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, ఆర్‌వి యస్ నగర్, చిత్తూరు నందు నిర్వహించడం జరుగుతుందని, ఈ రీజినల్ మెగా జాబు మేళనందు దాదాపు 100కు పైగా కంపెనీలు పాల్గొంటున్నాయని, 10వ తరగతి నుండి పీజీ ఫెయిల్, పాస్ అయిన 18 సం" నుండి 35 సం" మధ్య వయస్సు కలిగిన స్త్రీలు, పురుష అభ్యర్థులు హాజరుకావచ్చునని, ఈ విషయాన్ని గమనించి, ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. సలహాలు సూచనల కొరకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు సిసింద్రీ:8465830771, రసూల్:6300954441, అబ్దుల్ :8142509017, వేణు: 8374421195.

## టిడిపి నేతల సంబరాలు




**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా యూనివర్సిటీ నందు దిష్టిబొమ్మ దగ్ధం చేసారని నాడు పోలీసులు అక్రమ అరెస్టులు చేసిన శేషాద్రి నాయుడు,రామ్ మోహన నాయుడుకి మంగళవారంబెయిల్ మంజూరు అయింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని టిడిపి నేతలు మహిళా నేతలు యువ నేతలు ఎస్‌వి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్కు వెళ్లి వాళ్ళిద్దరిని ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, నగర పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చినబాబు మహేష్ యాదవ్, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, రాష్ట్ర నాయకులు బుల్లెట్ రమణ, దంపూర్ భాస్కర్ యాదవ్, శ్రీధర్ వర్మ, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు దినకర్ కోడూరు బాలసుబ్రమణ్యం యువత నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి మాటలను ఉద్యోగులు నమ్మొద్దు

- రాబోయేది జనసేన, టిడిపి ప్రభుత్వమే - ఉద్యోగ కార్మికులకు అండగా ఉంటాం
- జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అధికారం కోసం తప్పుడు మాటలతో మభ్యపెడుతున్న వైఎస్ఆర్సిపి నేతలను నమ్మవద్దని ఉద్యోగులకు జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి వెల్లడించారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో అధికారం కోసం వైఎస్ఆర్సిపి ఉద్యోగులను, కార్మికులను మోసం చేసిందని వారికి ఇచ్చిన హామీలను కూడా విస్మరించిందని



విమర్శించారు. ప్రస్తుతం తిరుపతిలో వైసీపీ నేతలు రోజు ఉద్యోగులను మోసం చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలన్నారు. టిటిడి ఉద్యోగులకు 8 కిలోమీటర్ల దూరంలో ఇళ్ల స్థలాలు ఇస్తామని మాట ఇచ్చి ప్రస్తుతం 40 కిలోమీటర్ల అవతల అడవి ప్రాంతంలో ఇల్లు కల్పించడం దుర్మార్గమన్నారు. ఓ ప్రైవేటు హోటల్ రోడ్డు కోసం ఎస్వీ యూనివర్సిటీలో చెట్లు నరికించి రోడ్డు వేసే పని చేపట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన–టిడిపి విజయం తథ్యమని, కార్మికుల ఉద్యోగులకు అండగా నిలిచి సంక్షేపం కోసం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. 1998లో వెల్డింగ్ యాజమాన్యాలు అసోసియేషన్ వర్కర్లకు ఆటోనగర్లో షాపులు నిర్మాణానికి భూమిని కేటాయించారు. కానీ ఆ భూమికి నేడు రేట్లు రెట్టింపు కావడంతో తుడా అధికారులు మా భూములను షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మాణాలు చేపట్టాలని వారి నుంచి భూములు లాక్కునందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వెల్డింగ్ అసోసియేషన్ వర్కర్లకు న్యాయం జరిగే వరకు వారికి అండగా జనసేన పార్టీ ఉంటుందన్నారు. వారితో కలిసి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జనసేన నేతలు దినేష్ జైన్, రాజేష్ ఆచారి, హిమవంత్, కిషోర్, పవన్, మనోజ్, సాయి దేవ్, మణి పాల్గొన్నారు.

## విద్యార్థి దశ ఓ వరం

- జ్ఞాన జ్యోతి వెలుగొందేందుకు విద్య ఆవశ్యకం
- చక్కటి ప్రణాళికతో మెరుగైన జీవితానికి మార్గం సుగుమం
- రాష్ట్రంలో విద్యాప్రమాణాల్లో విప్లవాత్మక సంస్కరణలు
- తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి
- 1,957 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, రైటింగ్ ప్యాడ్స్, బ్రెయిన్ ఎక్సర్ సైజ్ ఫజిల్ షీట్‌లు అందజేత

**చంద్రగిరి, తిరుపతి రూరల్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో విద్యాప్రమాణాల్లో విప్లవాత్మక సంస్కరణలకు సీఎం జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని తుడా ఛైర్మెన్, చంద్రగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థిదశ ఓ వరం అని, జ్ఞాన జ్యోతి వెలుగొందేందుకు విద్య ఆవశ్యకమని తెలిపారు. చక్కటి ప్రణాళికతో మెరుగైన జీవితానికి మార్గం సుగుమం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. నాడు – నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారు.. ప్రతి పేదవాడికి విద్యను చేరువ చేసేందుకు అమ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక వంటి పథకాలను అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. సీఎం జగనన్న స్ఫూర్తితో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి విద్యార్థులను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. మంగళవారం తిరుపతి రూరల్ పరిధిలోని తుమ్మలగుంట, వేదాంతపురం, తిరుచానూరు, ముండ్లపూడి, పాడిపేట, కొత్తూరు, వేమూరు, బ్రాహ్మణ పట్టు, మంగళం, రణధీరపురం, తిరుమల



నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలోని 1,957 మంది విద్యార్థులకు తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నోటు పుస్తకాలు, రైటింగ్ ప్యాడ్స్, బ్రెయిన్ ఎక్సర్ సైజ్ ఫజిల్ షీట్‌లు అందజేశారు. ఆయా పాఠశాలల్లో మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం లభించింది. ముందుగా చదువుల తల్లి సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుమ్మలగుంట పాఠశాలలో ఆయన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షించారు. తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆయా పాఠశాలల్లో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ఏ సంపద అయినా, బంధుత్వాలైనా మన నుండి దూరమవుతాయి.. కానీ విద్యా సంపదను ఎవరూ దోచుకోలేరన్నారు. అలాంటి విద్యను ప్రతి ఒక్కరూ సముపార్జించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఆధునిక టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. విద్యలేని వాడు వింతపశువు అని ఎందరో మహనీయులు విద్య ఔన్నత్యాన్ని తెలియజేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, ఎంపిడిఓ రమేష్ బాబు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ ప్రచారం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం మెలచ్చురు, కాలంపల్లి, గుండ్లపల్లి, కల్వగుంట గ్రామంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి మెలచ్చురు, కాలంపల్లి, గుండ్లపల్లి, కల్వగుంట గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి రంగినేని చెంచయ్య నాయుడు, రఘునాదరెడ్డి, దేశిరెడ్డి, పాపిరెడ్డి, బత్తిరెడ్డి, రవీంద్రనాద్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

## కాణిపాకం వరసిద్ధుని నిత్య అన్నదనానికి రూ. 2 లక్షల విరాళం

**ఐర్‌ాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి నిత్య అన్నదనానికి కడప చెందిన అరుణ్ కుమార్, కుటుంబ సభ్యులు, రూ.2 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ విరాళా దాతకు ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు శేష వస్త్రాలు చిత్రపటాలు అందజేశారు. ఈకార్య క్రమంలో ఆలయ సూపర్ డెంట్ , టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాబు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల హుండి లెక్కింపు మంగళవారం నిర్వహించారు అని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి రామారావు ఒక ప్రకటనలో తెలిపారు, మొత్తం నగదు 1,85,80,188, బంగారు 0.118.000 గ్రాములు, వెండి 572.350 కేజీలు, విదేశీ నగదు 15, యు ఎస్ ఏ మలేషియా నోట్లు 42, ఇతర దేశాలు నోట్లు 12, సౌదీ అరేబియా నోట్లు 69, ఈ నగదు మొత్తం 34 రోజులకు వచ్చింది అని దేవస్థానం అధికారులు తెలిపారు.

## జగనన్న ఇళ్ల నిర్మాణాలు పరిశీలన

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల గ్రామపంచాయతీలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సహకారంతో లబ్ధిదారులకు అందజేసిన న్యూ జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలను సర్పంచ్ ఇబ్రహీం ఖాన్ మంగళవారం పరిశీలించారు. జగనన్న కాలనీ ఇళ్లు లబ్ధిదారులకు అందించడానికి మంత్రి ఎనలేని కృషి చేశారని అన్నారు. దీనిని దృష్టిలో వుంచుకొని లబ్ధిదారులు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆదరించాలని కోరారు. జగనన్న కాలనీ ఇంటి పనులను త్వరగా పూర్తిచేయాలని కోరారు. కాలనీలో ఎలాంటి సమస్య వున్న తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ యోగానంద్, వర్క్ ఇన్స్పెక్టర్ మస్తానమ్మ, వీఆర్వో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.





పాదయాత్ర ద్వారా తిరుమలకు వెళుతున్న భక్తులు

## గోవింద నామస్మరణతో తిరుమలకు పాదయాత్ర

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గోవింద నామస్మరణతో తిరుమలకు తమిళనాడు రాష్ట్రం విల్లుపురం గ్రామానికి చెందిన భక్తులు పాదయాత్ర ద్వారా మంగళ వారం ప్రయాణం కొనసాగించారు. తిరుమలకు ప్రతి ఏడాది తమ గ్రామం నుండి భక్తులు కాలినడక ద్వారా తిరుమలకు వెళ్లడం ఆనవాయితీ అని, పాదయాత్ర ద్వారా తిరుమలకు చేరు కుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటామని భక్తులు తెలిపారు. సుమారు 100 మంది పైగా భక్తులు మండలంలోని పచ్చికాపలం ద్వారా తిరుమల కు వెళ్లారు.

## నేపాల్ ఖాట్మండు యూనివర్సిటీకి విసి ప్రొఫెసర్ డి భారతి ప్రయాణం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయు) ఖాట్మండు యూనివర్సిటీ నేపాల్ వారు సంయుక్తంగా నేపాల్ లోని ఖాట్మండు యూనివర్సిటీలో ఈనెల 15 నుంచి 17 వరకు భారత్ నేపాల్ హయ్యర్ ఎడ్యుకేషన్ సమ్మి ట్ జరగనుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ భారతికి అక్కడికి ఆహ్వా నం అందింది. ఈ ఆహ్వానం మేరకు నేపాల్‌కు మంగళవారం బయలుదేరారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ డి భారతి మీడియాతో మాట్లాడుతూ ఈ సమ్మిట్ యొక్క ముఖ్య ఉద్దే శాన్ని తెలియజేశారు. విద్య యొక్క అంతర్జాతీయకరణ, వివిధ వర్సిటీలతో రీసెర్చ్ కొలాబ రేషన్స్, ఫ్యాకల్టీ స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం, ట్వినింగ్ ప్రోగ్రామ్స్ ను మొదలు పెట్టడం, జాయింట్ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రాములు, విదేశీయ విద్యార్థులు భారతదేశంలో చదివేలాగా ఆకర్షించడం వంటి ప్రయోజనాలు ఈ సమ్మిట్ ద్వారా చేకూరనున్నాయని తెలిపారు. ఈ సమ్మిట్‌కు నేపాల్ ప్రధానమంత్రి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. భారతదేశ నేపాల్ నుండి 150 యూనివర్సిటీల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ మూడు రోజులలో భాగంగా కీ నోట్ అడ్రస్, పానల్ డిస్కషన్స్,నెట్వర్కింగ్, వంటి ప్రోగ్రామ్స్ జరగనున్నాయి. నేపాల్ దేశానికి సంబంధించిన ప్రిన్సిపల్స్ ఆఫ్ సీనియర్ సెకండరీ స్కూల్స్ మరియు స్టూడెంట్స్ ఈ మెగా ఈవెంట్‌లో పాల్గొననున్నారు

## విజ్ఞాన్ నగర్‌లో వీధి మధ్యలో సెప్టిక్ ట్యాంక్‌లు, కొరవడిన పారిశుద్ధ్యం



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం విజ్ఞాన్ నగర్ లో ఓ ఇంటి ముందు,వీధిలో సెప్టిక్ లు ఏర్పాటు చేసుకోవడం విడ్డురంగా విచిత్రంగా కనబడుతుంది.ఆ పరిసర ప్రాంతంలో మురికి నీరు నిల్వ చేరడం వలన మురికి కూపంగా మారింది.సెప్టిక్ ట్యాంక్ లు ఇంటి స్థల పరిధిలో కట్టుకోవాలి కానీ,వీధిలో సెప్టిక్ ట్యాంక్ ఏర్పాటు చేసుకుని,అందులో మురికి నీరు నింపడం ఏమిటి?.సంబంధిత అధికారులు వీది మధ్యలో ఏర్పాటు చేసిన మురికి నీరు నిల్వ కోసం ఏర్పాటు చేసిన సెప్టిక్ ట్యాంక్ లను తొలగించక పోతే ఇదే రీతిలో పలువురు వీధి మధ్యలో సెప్టిక్ ట్యాంక్‌లు ఏర్పాటు చేసుకునే ప్రమాదం పొంచి ఉంది.

## డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పచ్చికాపలంలో డ్రైనేజ్ సమస్య నెలకొనడంతో మంగళవారం సమస్యను పరిష్కరించినట్లు ఈవోపీఆర్డి పురుషోత్తం తెలిపారు. పచ్చికాపలంలో డ్రైనేజ్ సమస్య ఉందని జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు మేరకు పరిశీలించి సమస్యను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డిడిఓ శ్రీనివాసరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



డ్రైనేజ్ సమస్యను పరిశీలిస్తున్న ఈవోపీఆర్డి

## ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం రద్దు చేయాలి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని జిల్లా కోర్టులో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న న్యాయవాదులకు మద్దతుగా జై భీమ్ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్ న్యాయవాది పుష్పలత న్యాయవాదులు చేసే పోరాటానికి మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది జ్యోతి మూర్తి మాట్లాడుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన కొత్త ఏపీ ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మన్న ,సంపత్ కుమార్, మునీష్, నవీన్, ధనయ్య, ప్రభు, పరమేష్ మంజుల తదితరులు పాల్గొన్నారు.





# సాయినగర్‌లో సమస్యలు వెల్లువ

- రాత్రుళ్లు గంజాయి బ్యాచ్ ఆగడాలు
- పులివర్తి నాని దృష్టికి స్థానికుల సమస్యలు
- ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతా...పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలం, సాయినగర్ పంచాయితీ సమస్యలు వెల్లువెత్తుతున్నాయి. అండర్ డ్రైనేజ్ లేక మురుగు నీరు రోడ్లపైకి వస్తుందని, ఏళ్ల తరబడి పక్కా గృహాలు నిర్మించుకున్న పట్టాలు రెగ్యులరైజ్ చేయలేదని స్థానికులు తమ సమస్యలను చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని దృష్టికి తీసుకువచ్చారు. “మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని”,”బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ” కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయినగర్ పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేశారు. సాయినగర్ పార్కుల వద్ద, మైదాన ప్రాంతాల్లో రాత్రిళ్ళు గంజాయి కొడుతూ దారిని పోయే వారిపై దౌర్జన్యాలకు దిగుతున్నారని స్థానికులు పులివర్తి నానికి విన్నవించారు. ఫిర్యాదు చేయాలన్న గంజాయి బ్యాచ్ ఆగడాలకు భయపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇంత జరుగుతున్నా పోలీస్ పెట్రోలింగ్ వాహనం ఏ రోజు వచ్చిన దాఖలాలు లేవన్నారు. ఈ రాక్షస పాలన మరో 50 రోజుల్లో ముగుస్తుందని పులివర్తి నాని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సమస్యకు ఖచ్చితంగా పరిష్కారం చూపుతానని ఆయన స్పష్టం చేశారు.

**పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన...**

పేరూరు పంచాయితీలో తెలుగుదేశం పార్టీ వాల్ పోస్టర్స్ అధికార పార్టీ నేతలు చించివేశారు పార్టీ వాల్ స్టిక్కర్స్ ఉన్నా ఆటోను తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలిస్తున్న సమాచారం తెలిసి పులివర్తి నాని స్టేషన్ కు చేరుకున్నారు. స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. చంద్రగిరిలో అధికార పార్టీకి ఒక చట్టం, ప్రతిపక్షాలకు మరో చట్టం ఉందా అని ప్రశ్నించారు. సొంత నిధులతో పోస్టర్లు, స్టిక్కర్లు కార్యకర్తల సొంత ఇళ్లకు అంటిస్తే తొలగించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. సిఐ చొరవ తీసుకుని ఆటోను పంపించి వేయడంతో పులివర్తి నాని శాంతించారు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# మీకు మంచి జరిగింటేనే మళ్లీ మమ్మల్ని ఆశీర్వదించండి

**గంగవరం మేజర్‌న్యూస్:** గడచిన నాలు గన్నర సంవత్సరంలో వైయస్సార్ పార్టీ వల్ల మీకు మంచి జరిగింటేనే రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో మమ్మల్ని మళ్ళీ ఆశీర్వ దించండి అని పలమనేరు శాసనసభ్యులు పేర్కొన్నారు. మండలంకు సంబంధించి “ వైయస్సార్ ఆసరా పథకము నాల్గవ విడత మంజూరైన నిధులు పంపిణీ” కార్యక్రమం మంగళవారం స్థానిక సాయి నగర్ గ్రౌండ్ నందు స్థానిక సర్పంచ్ చంద్రమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమం లో ఎంపీ రెడ్డెప్ప తో కలిసి ఎమ్మెల్యే వెంకటే గౌడ పాల్గొని లబ్ధిదారులైన మహిళలకు మెగా చెక్కును పంపిణీ చెయ్యడం జరిగింది. గంగవరం మండలంకు సంబంధించిన 1065 మండల సంఘాలలోని 10650 మంది సభ్యులకి గానూ వైయస్సార్ ఆసరా పథకము నాల్గవ విడతలో రూ.10కోట్ల 35లక్షల 29వేల 329 రూపాయల చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగ వరం మండలంకి గాను వైఎస్ ఆర్ పథకం క్రింద ఇప్పటివరకూ మొత్తం రూ.41కోట్ల 41లక్షల 17వేల 316లను అందించడం జరి గిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా కులం,మతం, ప్రాంతం చూడం అని చెప్పాం. ఆ విధంగానే ఇచ్చిన మాట ప్రకారం అన్ని వర్గాలనూ పార్టీలకు అతీతంగా గౌరవంగా చూసి పథకాలు అందించామన్నారు.గత టీడీపీ పాలనలో అందరూ బితుకు బితుకుమని జీవించేవారు. 2019 ఎన్నికల ముందే చెప్పాను. విపక్ష నేత చంద్రబాబు మాదిరి మాయ మాటలు చెప్పి మోసం చేయము అని..చెప్పిన విధంగానే 4 విడతల్లో బ్యాంకులకు మీ మీ రుణాలను చెల్లిస్తాం అని చెప్పాం. నాలుగో విడత చెల్లించేందుకు ఈ రోజు మనమంతా ఇక్కడ సమావేశం అవడం నాకు చాలా సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి సుభాష్ చంద్రబోస్,ఎంపీపీ వెంకటరమణ, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రహ్లాద, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు గిరి రాజారెడ్డి,జెసిఎస్ అధ్యక్షులు వినోద్ కుమార్ రెడ్డి,శ్రీరాములు రెడ్డి,ఎంపీటీసీ లు భారతి మహేష్, బాలులేఖ్య, శ్రీధర్, నాయకులు బద్రి, రెడ్డి ప్రసాద్, అనిల్, ఉదయ్, జమీర్ బాషా, సుమంత్(నాని),నాయకులు, మండల అధికారులు, కార్యకర్తలు, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# సీఎం సహాయ నిధి కింద  చెక్కు పంపిణీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడి.. కోలుకొంటూన్న ముస్లిం కాలనీకీ చెందిన యువకుడు అసిఫ్ షరీఫ్. సీఎం సహాయ నిధి కింద 3,20000చెక్కును డిప్యూటీ సీఎం. నారాయణ స్వామి అ దేశాల మేరకు అంద జేస్తున్న వైసీపీ నాయకులు ఎంపీపీ ల తాబాలాజీ, సర్పంచ్ ధనుజయ వర్మ,హమీద్ ఖాన్, ఉస్మాన్ ,మున్నా, శేషాద్రి, గోపి, ధనరాజ్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముస్లింలు మాట్లాడుతూ సీఎం సహాయని కింద నగదు చెల్లించడం పట్ల అభినందన తెలిపారు.

## తిరుపతి డివిజన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా ఆరని ప్రసన్నకుమార్ బాధ్యతల స్వీకరణ



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా తిరుపతి ఆర్డీవో కార్యాలయ తిరుపతి డివిజన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (డిఏఓ)గా ఆరని ప్రసన్న కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నాగలాపురం మండల తహసిల్దారుగా పనిచేస్తూ రానున్న ఎన్నికలు నేపథ్యంలో తిరుపతి ఆర్డిఓ కార్యాలయ తిరుపతి జిల్లా తిరుపతి డివిజన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా విధులు చేపట్టారు. మొట్ట మొదట రెవెన్యూ శాఖలో పుంగనూరులో జూనియర్ అసిస్టెంట్‌గా బాధ్యతలు చేపట్టి అంచలంచెలుగా పదోన్నతుల పొందుతూ తహసీల్దార్ నుంచి డిఏఓగా పదోన్నతి పొందారు.గత 35 సంవత్సరాలుగా ఆయన సేవలను రెవెన్యూ శాఖకు అందించారు. నీతికి నిజాయితీకి మారుపేరైన ఏ ప్రసన్నకుమార్ సేవలను ఈ ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని సేవలు అందించుకోనుంది.

## ఐఐటి-జెఈఈ ఫలితాలలో విజయం విద్యార్థుల విజయకేతనం

**- విజయం విద్యా సంస్థల అధినేత తేజోమూర్తి**



**ఐఐటి-జెఈఈలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** మంగళవారం విడుదలైన ఐఐటి-జెఈఈ మెయిన్స్ ఫలితాలలో స్థానిక విజయం జూనియర్ కళాశాలలో విద్యార్థులు జాతీయ స్థాయి ఓపన్ కేటగిరిలో విజయకేతనం ఎగురవేశారని విజయం విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో పాటు ప్రణాళిక బద్ధంగా చదివితే ఎలాంటి పోటీ పరీక్షలో నైనా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని, తల్లితండ్రులు, గురువుల ప్రోత్తహం విద్యార్థుల విజయానికి ఎంతగానో తోడ్పడతాయని తెలియచేశారు. చిన్నప్పటి నుంచే చదువునే అభ్యసనంగా మార్చుకుంటే పోటీ పరీక్షలలో ఉండు ఒత్తిడిని సులభంగా జయించవచ్చునని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఫలితాలు సాధించిన విద్యార్థులు ఎన్ లోకేష్ 93.75, బి.జగదీష్ ప్రసాద్ 88.77 శాతం సాధించి అగ్రస్థానంలో నిలపగా. కళాశాలకు చెందిన 14మంది విద్యార్థులు 80కి పైగా పర్సంటైల్ సాధించారని 26 మంది విద్యార్థులు జెఈఈ అడ్వాన్స్ అర్హత సాధించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయం విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డా. ఎం. శైలజా మూర్తి, ప్రిన్సిపాల్ ఎం. జీవరత్నం నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిషత్ గ్యారంటీ విజయవంతం చేయండి

**- పూతలపట్టు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళీ మోహన్ పిలుపు**




**ఐరాల, మేజర్‌న్యూస్:** బాబు షూరిటీ భవిషత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తవణంపల్లి మండలంలోని నిర్వహించే బాబు షూరిటి భవిషత్ గ్యారంటీ కార్యక్రమానికి మండలంలో పలువురు తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొని విజయవంతం చేయాలని పూతలపట్టు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీ మోహన్ పిలుపునిచ్చారు. ఈమేరకు మండల పరిధిలోని చింతమాకుల పల్లి గ్రామంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభం చేస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు, 5 గంటలకు కారకాంపల్లి, జెట్టిపల్లి గ్రామంలో 3గంటలకు, మైల వారిపల్లి సాయంత్రం 4 గంటలకు, సాయంత్రం 5 గంటలకు పల్లి చెరువు వంటి గ్రామాలలో నిర్వహించే కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని మురళీ మోహన్ కోరారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సమాజంలో పర్యావరణ పరిరక్షణ కష్టంగా మారిందని, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని శ్రీ పద్మావతమ్మ నర్సింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లీలావతి పేర్కొన్నారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ గ్రామంలో రెండో రోజు ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తొండవాడ, అరుంధతి వాడ గ్రామాలలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత పై అరుంధతి వాడలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు నాటిక రూపంలో వేసి స్థానికులకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రజల ఆరోగ్య పరిస్థితి గురించి వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి సమాజాన్ని సేకరించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లీలావతి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మన ఆరోగ్యం బాగుంటుంది అని చెప్పారు. ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా మనం నడుంబిగించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి.ఆర్. లీలావతి, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి. మునిరేఖ ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు నిర్వహించారు.

# పెండింగ్ బకాయిలు సత్వరమే చెల్లించాలి

**- సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలి**
**- ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి**
**- ఏపీ జెఏసి జిల్లా అధ్యక్షులు కె వి రాఘవులు డిమాండ్**



**ఏపీ జేఏసీ నాయకులతో జిల్లా అధ్యక్షులు రాఘవులు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లుకు ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలను సత్వరమే చెల్లించాలని ఏపీ జెఏసి జిల్లా అధ్యక్షులు కె వి రాఘవులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఏపీ ఎన్జీవో అతిధి భవనంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా న్యాయ పరమైన డిమాండ్లను 30 శాతం ఫిట్మెంట్ 12వ పిఆర్సిని వెంటనే ప్రకటించాలని పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని లీవులు మంజూరు. జిపిఎఫ్ ఏపీజిఎల్ఐ, మెడికల్ రీయంబర్స్మెంట్ క్లైములు వెంటనే చెల్లించాలని ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని సిపిఎస్ జిపిఎస్లను రద్దు పరచి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ శాఖలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని ఈనెల 14వ తారీకు నుండి దశల వారిగా నిరసన కార్యక్రమాలు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు అన్ని జిల్లా కేంద్రంలో వినతి పత్రాలను సమర్పించుట, 15, 16 తేదీలలో మధ్యాహ్న భోజన సమయాలలో నిరసన, 17వ తేదీన అన్ని తాలూకా కార్యాలయాలు ర్యాలీలు నిర్వహించుట, 21 నుంచి 24 వ తేదీ వరకు రాష్ట్ర నాయకులు జిల్లాల్లో పర్యటిస్తారని 27వ తేదీన చలో అసెంబ్లీ చేపట్టనున్నట్లు పిలుపు నివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ వీజీ రఘు, జిల్లా జేఏసీ జనరల్ సెక్రెటరీ రమణ, చంగల్ రాయమందిడి సిటీ అధ్యక్షులు భాను ప్రకాష్ జిల్లా ఉపాధ్యక్షులు బాలసుబ్రమణ్యం పురుషోత్తం రెడ్డి ప్రదీప్ కుమార్ రమేష్ మహేష్ మురళీ మోహన్ సిటీ సెక్రెటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

# విద్యతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అన్నారు. చంద్రగిరి ప్రభుత్వ బాలుర, ప్రభుత్వ బాలికల, జెఆర్. కేఆర్, రెడ్డివీధి, అక్కగార్ల కాలనీ, వికలాంగుల కాలనీ, నాగల్ చెరువు, దోర్నకంబాల, గంగుడుపల్లి, మల్లయ్యపల్లి గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి లక్ష్మి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మనిషికి తిండి, బట్ట, వసతితో పాటు విద్య అత్యంత ఆవశ్యకమని తెలిపారు. వాతావరణంలో మార్పులు, కోవిడ్ - 19 మహమ్మారి, కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అనేక కారణాల వల్ల విద్యా రంగంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. వేగంగా మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఆరోగ్యకరమైన ఆలోచనలను పెంపొందించడం, అభిజ్ఞా సామర్థ్యాలను అభివృద్ధి చేయడం, అవసరమైన నైపుణ్యాలను అందించడం, మంచి మానవులుగా తీర్చిదిద్దడానికి నాణ్యమైన విద్య అవసరమన్నారు. నాణ్యమైన విద్యను ప్రతి ఒక్కరికీ అందించేందుకు సీఎం జగనన్న సంకల్పించారని వివరించారు. నియోజకవర్గంలో విద్యార్థులకు ఇతోధికంగా సాయం అందించాలని సంకల్పించి పుస్తకాల పంపిణీ చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ ప్రక్రియ దశాబ్ద కాలంగా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు దెయ్యాల మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, రాజులు సుజాత, నజరత్ బహర్, అశ్విని ప్రవీణ్ కుమార్, బోస్ చంద్రారెడ్డి, ఔరంగజేబు, డివిజన్ అధ్యక్షులు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, పసల నాగరాజు, సర్పంచులు రూపరామ్మూర్తి, గౌతమి, ధర్మారెడ్డి, నాయకులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, రామ్మూర్తి, హరినాథ్, ప్రసన్న జ్యోతి, మట్టిరెడ్డి నవీన్ రెడ్డి, సూరి, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఎఫెక్ట్ -మెడికల్ ఆఫీసర్ బదిలీ

**- పేరుకే వైద్యులు-ఆసుపత్రికి రారు**
**- చౌడేపల్లి నుండి పుదుపేట నార్త్,నగిరికి బదిలీ**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరుకు మాత్రమే అక్కడ డాక్టర్లు సక్రమంగా రారు.వస్తే సరిగా పని చేయరు. ఏమైనా అడిగితే మేం చూసుకుంటాంలే అంటారు. ఇది పేరుకు మాత్రమే 24 గంటల ఆసుపత్రి ఇందులో ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఒక ల్యాబ్ టెక్నిషియన్, ఫార్మసిస్టు, పి. హెచ్. యన్ ఇలా దాదాపు పదిహేడు మంది సిబ్బంది ఉంటే నేడు కేవలం ఫార్మసిస్టు, అటెండర్, యు.డి.సి,పి. హెచ్.యన్ మాత్రమే విధులలో ఉన్నారు. ఐతే ఆసుపత్రి విధులలో ఉండాల్సిన డాక్టర్లు వాళ్ళ సొంత పనులలో ఉన్నారు. ఎవరైనా ఆన్ డ్యూటీ వెళ్తున్నప్పుడు మూమెంట్ రిజిష్టర్‌లో రాయాల్సిన అవసరం ఉందా? లేదా? 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక ఆన్ డ్యూటీ డాక్టర్ ఉండాలి.ఇంకోక డాక్టర్ ఫీల్డ్‌లో ఉండవచ్చును. అలాగ పదిహేను రోజులు ఒక డాక్టర్, పదిహేను రోజులు ఇంకోడాక్టర్ పనిచేయాల్సి ఉంటుంది.ఐతే ఇక్కడ డాక్టర్లు అందుకు విరుద్దంగా పనిచేస్తున్నారు. ఇక పోతే స్టాఫ్ నర్సులు ముగ్గురు ఉండాలి. వాళ్ళకు షిఫ్ట్ ప్రకారం డ్యూటీలుంటాయి. ప్రతి స్టాఫ్ నర్స్‌కు ఎనిమిది గంటలు డ్యూటీ ఉంటుంది. నేడు ఏ స్టాఫ్ నర్స్ కూడా డ్యూటీకి రాలేదు. ఇదేమని యుడిసిని అడిగితే నాకేం తెలియదు అని అంటున్నారు. పోనీ సి.యల్ ఐనా పెట్టారా? అంటే అది కూడా తెలియదంటున్నారు. అంటే చౌడేపల్లి ప్రాథమిక ఆసుపత్రిలో ఉన్న సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించలేదని,సమయానికి రావడం లేదని,విధులకు హాజరు కాకుండా మరుసటి రోజు అటెండెన్స్‌లో దిద్దడం వంటివి చేస్తున్నారని ఇట్టే తెలిసిపోతుంది.

**ఎవరైనా అత్యవసర చికిత్స కోసరం వస్తే అంతే సంగతులు...**

ఎందుకంటే గతం లోకూడా అత్యవసర విభాగంలో సక్రమంగా విధులు నిర్వహించక చనిపోయిన సంఘటనలు చాలా ఉన్నాయి. ఈ సమస్య పైన ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ ను వివరణ అడుగ్గా ఈ విషయం తమదృష్టికి వచ్చిందని వెంటనే ఈ సమస్యను స్థానిక మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , ఉన్నతాధికారుల ,దృష్టికి తీసుకొని వెళ్ళి ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూస్తామని ఆయన అన్నారు. నేటి దినపత్రిక సూర్య లో వచ్చిన వార్తకథనానికి స్పందించిన అధికారులు ఎట్టకేలకి చౌడేపల్లి మెడికల్ ఆఫీసర్ జి.పవన్ కుమార్ ను అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పుదుపేట నార్త్ ,నగిరి,చిత్తూరు జిల్లా కు తాత్కాలిక బదిలీ చేశారు.


సూర్య
పేరుకే వైద్యులు-ఆసుపత్రికి రారు!







## పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి

**- ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ పరిధిలో పోలింగ్ కేంద్రాలను ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన సౌకర్యాలు కల్పన, చేపట్టిన పనులను పరిశీలించారు. నగర పాలక పరిధిలో షర్మన్ బాలిక ఉన్నత పాఠశాల, సీకే పల్లి ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఐటిఐ, బ్రిడ్జి స్కూల్, గాండ్లపల్లి ఉన్నత పాఠశాలలోని 11 పోలింగ్ కేంద్రాలను కమిషనర్ తనిఖీ చేశారు. ప్రధానంగా నీటి సరఫరా, విద్యుత్, ఫర్నిచర్, మరుగుదొడ్లు, రాంపుల నిర్మాణాలను పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశించిన పనులు వేగంగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ విభాగం ఏఈలు, డీఈలు సత్వరం చర్యలు చేపట్టాలన్నారు. జరుగుతున్న పనులను రోజువారిగా పర్యవేక్షించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, డీఈలు వెంకట ప్రసాద్, రమణ, ఏఈలు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ప్రధమ వార్షిక బ్రహ్మోత్సవాలు

**- ఆకట్టుకున్న చిన్నారుల డప్పుల వాయిద్య బృందాలు - సంగీత నృత్య కార్యక్రమాలు**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ మండల పరిధిలో వెలసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం ఉదయం హోమం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు స్వామి అమ్మవార్లు చిన్న శేష వాహనంపై రాత్రి 7 గంటలకు హంస వాహనంపై నగర వీధుల గుండా విహరించారు. భక్తులు స్వామి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. చిన్నారుల డప్పుల వాయిద్యం బృందాలు కళాకారుల కోలాటాలు రాత్రి నిర్వహించిన సంగీత నృత్య కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేశ్వర్లు బిందు చంద్రబాబు శివ శంకరయ్య లక్ష్మీపతి లక్ష్మీపతి రాజు గోవింద గంగయ్య జయరాం చంద్రకళ ప్రసాద్ నగర ప్రజలు కళాకారులు మహిళలు యువత చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లకు వెండి దర్పణం విరాళం

**- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు మంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకి రెయిన్‌బో హాస్పిటల్ కడప వాస్తవ్యులు ఎం.శ్రీనివాసరావు దంపతులు ఒక కిలో 50 గ్రాములు సుమారు ఒక లక్ష 12 వేల 57 రూపాయలు విలువ గల వెండి దర్పణాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంలో దేవస్థానానికి విరాళంగా అందజేశారు, అనంతరం సన్నిధానం వద్ద ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరూ తారక శ్రీనివాసులు ఎం.శ్రీనివాసరావు దంపతులు దంపతులను శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తి స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ ప్రత్యేక గమనిక సభ్యురాలు శ్రీదేవి దేవస్థానం అధికారులు టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి పట్టణ ప్రముఖులు వెంకటసుబ్బయ్య, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దేవస్థానానికి వెండి దర్పణం విరాళం ఇస్తున్న దాతలు

## గంగమ్మ ఆలయంలో టిడిపి నేతల అరాచకాలు

**- అమ్మవారికి ఆగ్రహానికి గురికాక తప్పదు**
**- అలయాల అభివృద్ధిని పట్టించుకోని చంద్రబాబు**
**- ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చరిత్ర కలిగి తిరుపతి నగర గ్రామదేవతగా ఆశేష భక్తజన పూజలందుకుంటున్న శ్రీతాతయ్య గుంట గంగమ్మ ఆలయాన్ని నిరసనలతో టిడిపి నేతలు అరాచకాలు సృష్టించి అపవిత్రం చేశారని ఆలయ చైర్మన్ కట్టా గోపియాదవ్ మండబడ్డారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మీడియాతో మాట్లాడి తీవ్ర స్థాయిలో మెత్తారు. ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్లు కల్పితాలతో ప్రజలను భ్రమలో పెట్టి పాలన సాగించిన ఘనత టిడిపి నేతలకే దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి దోచుకోవడం పంచుకోవడం నిత్యం తెలుగుదేశం పార్టీ నేతలకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. నాటి మాజీ సీఎం చంద్రబాబు బాటలోనే తిరుపతిలోని టీడీపీ నేతలు పయనిస్తూ మరింత దిగారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఎండగట్టారు. అధికార దాహం కోసం ఎంతటి పనికైనా తెగించే దుర్మార్గపు అరాచక శక్తులు టీడీపీ. నేతలు మంగళవారం గంగమ్మ ఆలయాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం హేమమైన చర్య అన్నారు. ఎంతో పవిత్రమైన గంగమ్మతల్లి ఆలయంలో అరుపులు, కేకలతో నిరసనలు చేపట్టి భక్తులను సైతం భయభ్రాంతులకు గురి చేసి ఆలయ ప్రాంగణమంతా ఆందోళనలు రేకెత్తించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. గత 14 ఏళ్లు సీఎంగా పాలన సాగించిన చంద్రబాబు ఏనాడు తిరుపతి నగరంలోని ఆలయాల అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. నేడు టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సౌజన్యంతో నగరంలోని అత్యంత ప్రాచీనమైన, పురాతనమైన చరిత్రకు చిహ్నాలుగా నిలిచిన ఆలయాలను మరింత ఆధునీకరణతో పునరుద్ధరించే కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. తద్వారా అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన ఆలయాల పవిత్రత చారిత్రను భావితరాలకు అందించేందుకు నిరంతరం అంకులిత దీక్షతలో ఆయన శ్రమిస్తున్నారన్నారు. దీన్ని చూసి ఓర్వలేని అరాచక శక్తులైన టిడిపీ నేతలు గంగమ్మ ఆలయంలో నిరసనలు తెలపడం దుర్మార్గమన్నారు. అమ్మవారికి పై ఏ మాత్రం భక్తి కూడా లేకుండా తను రాజకీయ స్వలాభమే లక్ష్యంగా నిరసనలతో అబాసుపాలు చేశారని విమర్శించారు. ఈ నిరసనలో పాల్గొన్న వారంతా లిక్కర్ ఎర్రచందనం, వడ్డీ, భూమి మాఫియా దొంగలేనని ఆరోపించారు. సుమారు 150 మంది టీడీపీ నేతలు కనీసం టిక్కెట్లు కూడా తీసుకోకుండా రౌడీలులా ఆలయం ఆవరణలోకి ప్రవేశించి నిరసనలు చేసిన తీరు వారి రాజకీయ దాహానికి నిదర్శమన్నారు. భావితరాలకు అందించేందుకు నిరంతరం తతో జయన శ్రమిస్తునా టీడీపీ నేతలు గంగమ్మ ఆలయంలో నిరసనలు తెలపడం దుర్మార్గమన్నారు. అత్యంత భక్తితో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించే భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పివల్లి గంగమ్మతల్లి అని, అలాంటే ఆలయ ప్రాంగణంలో నిరసనలు చేపట్టిన పాపాత్ములైన టీడీపీ నేతలు గంగమ్మతల్లి ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ సమావేశంలో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వరావు, రమణమ్మ, క్రిష్ణవేణమ్మ, రూప తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ చైర్మన్ బాబు యాదవ్ పాల్గొన్నారు.

## రాజకీయ ప్రచారాలకు ప్రభుత్వ ఉద్యోగులను రమ్మనటం హేయమైన చర్య

**- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాజకీయ పార్టీలు నిర్వహించే ప్రచార సభలకు, కార్యక్రమాలకు ప్రభుత్వ ఉద్యోగులను రమ్మనడం, వేధించటం హేయమైన చర్య అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులని వైసిపి ప్రచార సభలకు రమ్మని బలవంతం చేయటం సమంజసం కాదని ప్రధానంగా విభాగంలో విధులు నిర్వహిస్తున్న స్విమ్స్ ఉద్యోగస్తులని 300 మందిని తమ ప్రచార సభలకు రమ్మని వేధించడంతో పాటు అంగన్వాడి, ఆశా వర్కర్ ని ,డ్వాక్రా మహిళలని , కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి "సిద్ధం" సభలకు రావాలని బలవంతంగా తరలించడం మిక్కిలి హేయమైన చర్యగా అభివర్ణించారు. వైసీపీ ప్రచార సభలకు ప్రజలు రాకపోవడం వల్లనే, ఉద్యోగస్తులను సభలకు రమ్మని వేధిస్తున్నారన్నారు. ఎన్నికల కమిషన్ రాజకీయ నాయకుల సేవలో తరించారని ఐఏఎస్ , పోలీస్, ప్రభుత్వ ఉద్యోగస్తుల పై వేటు వేసిన విషయం తెలిసిందే, ఉద్యోగులు చట్టానికి విరుద్ధంగా ఎన్నికలకు ప్రచార సభలో పాల్గొంటే భారీ మూల్యం తప్పదని, ఈ విషయాన్ని ఎన్నికలు కమిషన్ దృష్టికి వీడియోలతో సహా తీసుకెళ్తాం అని తెలిపారు. మీడియా సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సునీల్ చౌదరి పాల్గొన్నారు.




## సీట్ల కేటాయింపులో బలిజలకు న్యాయం చేయండి

**- రానున్న ఎన్నికలలో వైసీపీ తగిన మూల్యం చెల్లించక తప్పదు**
**- రాష్ట్ర కాపు నేత ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ హెచ్చరిక**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికలలో రాష్ట్రంలోని బలిజ, కాపు, తెగల, ఒంటరి కులస్తులకు సీట్ల కేటాయింపులో నిర్లక్ష్యం నిర్వహిస్తే వైసిపి తగిన మూల్యం చెల్లించక తప్పదని కాపు సంఘం రాష్ట్ర నేత ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ హెచ్చరించారు. మంగళవారం ఫస్ట్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలో బలిజల పట్ల వైసీపీ అవలంబిస్తున్న తీరును ఎండగట్టారు. రాయలసీమలో16% ఉన్న బలిజ, కాపులకు ఉన్న 74 సీట్లులో తగిన విధంగా సీట్లు కేటాయించి ప్రాధాన్య కల్పించాలని కోరారు. వైయస్సార్సీపి ప్రభుత్వ గత ఎన్నికలలో బలిజలకు రెండు సీట్లు కేటాయించిందని, ప్రస్తుతం ఈ రెండుసీట్లను కూడా వైసీపీ తమ సామజిక వర్గానికే కట్టబెట్టడం మంచిపద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తమ రెడ్డి సామాజిక వర్గానికే అన్ని పదవులు, అసెంబ్లీ సీట్లు కట్టబెడుతూ ఒక్క సామజిక వర్గ ముఖ్యమంత్రి గానే వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రానున్న రోజుల్లో బలిజలు ఏకమై ఓటు రూపంలో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెబుతారని తెలిపారు. బలిజ నాయకులు కృష్ణయ్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రిజర్వేషన్ అంశం ఈడబ్ల్యూఎస్ కింద 10 శాతం రిజర్వేషన్ ను రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న గాని, గత తెదేపా ప్రభుత్వం ఇచ్చిన హామీని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం బలిజలపై అక్కసుతో కేటాయించకపోవడం దారుణమని పేర్కొన్నారు. బలిజలకు సీట్ల కేటాయింపులు పునరాలోచించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికలలో తమకు న్యాయం చేసిన పార్టీకి తమ మద్దతు ఉంటుందని, ఓటుతో తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు బెల్లంకొండ సురేష్, రాజేంద్ర, రామారావు, బాసికర్ల రఘు పాల్గొన్నారు.



# చిరు చాపల వ్యాపారస్తులకు నష్టపరిహారం చెల్లించాలి.

**మఠం ఏ వో శ్రీనివాసరెడ్డి దౌర్జన్యం నశించాలి...ఎం కె నాయుడు కాలనీలో మఠం భూముల్లో కడుతున్న విల్లాస్ ను తక్షణమే కూల్చివేయాలి.**

**సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్**



**(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)**...శ్రీనివాస కళ్యాణ మండపాల వద్ద చిరు చాపల వ్యాపారస్తులకు జరిగిన నష్టాన్ని మఠం అధికారులు తక్షణమే చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకి వీధి విక్రదారుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కృష్ణాపురం తానా వద్ద నుండి ర్యాలీగా వెళ్లి హాథీరాంజీ మఠం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ హాథీరాంజీ మఠం భూములు లీజు పేరుతో ఎం కె నాయుడు కాలనీలో మఠం భూమి కోట్లాది రూపాయలకు అమ్ముకుంటూ విల్లాస్ కడుతున్నారని గతంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేసిన ఆందోళన చేసిన వారిపై అక్రమ అరెస్టులు చేశారు తప్ప మఠం భూమిని మాత్రం భూ అక్రమ దారులు ఆక్రమించుకొని పెద్ద పెద్ద బిల్డింగులు కడుతున్న వాటిని ఏమైనా మాత్రం మఠం అధికా రులు పట్టించుకోకుండా నిమ్మక నిరుత్తి నట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. శ్రీనివాస కళ్యాణం మండపాల వద్ద మఠం భూములలో షెడ్లు నిర్మించుకొని కొంతమంది భూ అక్రమ దారులు బాడుగలు వసూలు చేసుకుని పోతున్నారని వాటిని ఏమని మాత్రం పట్టించుకోకుండా వీధిలో అమ్ముకునే చిరు వ్యాపారస్తులు రోడ్డు అ నుకొని మఠం భూమి వద్ద చేపల అమ్ము కుంటే దౌర్జన్యంగా పోలీస్ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని పట్టలు కట్టుకొని వ్యాపారం చేసుకుంటూ ఉంటే జెసిపు లతో దాడి చేయించి ఐదు లక్షల పైగా నష్ట చేశారని వాపోయారు. మఠం అధికారులకు ధైర్యం ఉంటే ఎం కె నాయుడు కాలనీలో కడుతున్న బిల్డింగులు కొడితే కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం అంత అండగా నిల బడుతుందని అన్నారు. మఠం భూములను కాపాడు కొస్తున్న పేదవారి జోలికి వస్తే పెద్ద ఎత్తున హథి రాంజీ మఠం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరి ంచారు. అనంతరం అథిరాంజి కార్యాలయంలో లా అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. వారు మాట్లాడుతూ చిరు చాపల వ్యాపారస్తులు మఠం భూములు ఆక్రమణకు గురికాకుండా చూసుకోవాలని అధికారులు కూడా చిన్న కుటుంబాల నుండి నే వచ్చిన వారే అని ఇంకా అలా జరగదని, పై అధికారులతో మాట్లాడి వారికి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ధర్నాను విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్న పెంచలయ్య, నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ శ్రీరాములు, నగర కార్యదర్శి ఎన్ డి రవి, నగర కార్యవర్గ సభ్యులు ఎన్ శివ, పద్మా రెడ్డి, రామకృష్ణ, బండి చలపతి, గోవిందస్వామి, జింక నాగరాజు, వీధి వ్యాపారస్తులు యూనియన్ నగర కార్యదర్శి శ్రీనివాసులు, ఏపీ బాల, ఆర్వి రమేష్, వెంకటేష్ ,సురేష్, ప్రమీల, నవీన్, ప్రవీణ్, విజయ, అలివేలమ్మ ,విజయ్ కుమార్ వీధి వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనం కోసమే జనసేన జీవిస్తోంది

**ప్రజల కోసం పరితపించే పరోపకారి పవన్ కళ్యాణ్**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మండలం, కార్వేటినగరం మండల కేంద్రంలో జనం కోసం జనసేన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ సతీమణి స్రవంతి రెడ్డి పాల్గొన్నారు. స్రవంతి రెడ్డి, జనసేన పార్టీ నాయకులతో కలిసి ఇష్టాగోస్టిగా ప్రతి ఇంటిని సందర్శించి, భవిష్యత్తు గ్యారంటీలోని అంశాల్ని వివరించారు. ఈ సందర్భంగా స్రవంతి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జనం కోసమే జనసేన పార్టీని స్థాపించారని, ప్రజల కోసమే పరితపించే గొప్ప నాయకులు, తాను సంపాదించినటువంటి డబ్బులో 48 కోట్ల రూపాయలు రుణ ప్రాయంగా నిరుపేదలకు పచ్చి పెట్టిన మహా నాయకులని కొని యాడారు. అందుకే ఇలాంటి స్వార్థం లేని నాయకులు, అధికారంలో లేక పోయినప్పటికీ స్వలాభా పెక్ష లేకుండా సహాయ కార్యక్రమాలు చేస్తుంటే, అధికారమిస్తే, అందలమెక్కిస్తే, ముఖ్యమంత్రిని చేస్తే రాయల పాలన తీసుకురావడమే కాకుండా, ప్రజలకు అద్భుతమైన సుపరిపాలన అందిస్తారని ఉద్ఘాటించారు. మా ధ్యేయం పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేయడం, మా లక్ష్యం ప్రజలకు సుపరిపాలన అందించడమని తెలియజేసారు. కార్వేటి నగరాన్ని మహానగరం చేస్తామని, జనసేన తెలుగుదేశం అధికారంలోకి రాగానే, ప్రతి వీధిని సుందరంగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా పనిచేస్తామని, కార్వేటినగరం ప్రజల కోరికను నెరవేర్చి, అంగరంగ వైభవంగా కార్వేటి నగరాన్ని మారుస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ స్థానికంగానే నివాసం ఉంటూ, స్థానిక ప్రజల మధ్యలో నివసిస్తూ, వాళ్ల సమస్యల్లో పాలుపంచుకుంటూ, సమస్య పరిష్కారమయ్యేంతవరకు వారి కోసం పోరాడుతూ , పవన్ కళ్యాణ్ అరుగు జాడల్లో నడుస్తూ, జీవిస్తున్నటువంటి వ్యక్తి ని చూసి ఒకసారి పవన్ కళ్యాణ్ కు అవకాశం ఇవ్వాలని కార్వేటినగరం మండల ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, మండల బూత్ కన్వీనర్ మండి సురేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సెల్వి, టౌన్ ఉపాధ్యక్షులు చంద్ర, మండల ప్రధాన కార్యదర్శి రుద్ర, పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, వెదురు కుప్పం మండల ప్రధాన కార్యదర్శి బెనర్జీ, వెదురుకుప్పం యువజన అధ్యక్షులు సతీష్, కాపు యువసేన మండల అధ్యక్షులు మాదాసి వెంకటేష్, నాయకులు రూపేష్ , జనసైనికులు తులసి, రాజేష్ పాల్గొన్నారు.

### పాలకలలో జగనన్న
## ఆరోగ్య సురక్ష కార్యక్రమం



ఐరాల, మేజర్‌న్యూస్:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మన రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయడమే ముఖ్య లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష అను కార్యక్రమాన్ని ప్రారంభించారని ఈవో పీఆర్డి కుసుమకుమారి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రెండోవిడ త- జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం మంగళవారం ఐరాల మండలంలో పొలకల పంచాయతీలో గల పొలకల 2 సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సర్జన్, జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్, ఆప్తమాలజిస్ట్ స్పెషలిస్టులు, ఫార్మసిస్టులు, 104 సర్వీసెస్, ఎ ఎ ఏ యన్ యం, ఆశా కార్యకర్తలు,యం ఎల్ హెచ్ పి లు లు,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని ప్రజలకు ఉచిత సేవలను అందించారు. ఈ మహోత్తర కార్యక్ర మంలో పొలకల పంచాయతీ సర్పంచ్ వై. వసంత ,ఎంపీటీసీ విద్యా సాగర్ రెడ్డి , పొలకల పంచాయితీ ఈవో చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి శరణ్ తేజ , పొలకల సచివాలయ కన్వీనర్లు సురేంద్ర రెడ్డి, భాస్కర్, వేణుగోపాల్, జ్యోతి రెడ్డి మరియు పొలకల నాయకులు టెరిన్ కుమార్ రెడ్డి, శేషాద్రి పాల్గొన్నారు. అదేవిధంగా హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి డాక్టర్ పూర్ణ లత, డాక్టర్ శిరీష, సి హెచ్ ఓ సుగుణావతి, పి హెచ్ ఎన్ జీవకళ, హెల్త్ అసి స్టెంట్ సుధాకర్ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 323 మంది ఆరోగ్య సేవలను లబ్ధి పొందారు.

## 14న మండల సర్వసభ్య సమావేశం

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:**చౌడేపల్లి మండల సర్వసభ్య సమావేశం ఈనెల 14న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో డాక్టర్ వెంకటేశు తెలిపారు స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మండల పరిపాలన భవనంలో జరిగే సమావేశానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

### ఇందిరానగర్‌లో జగనన్నకు చెబుదాం
## స్పందన కార్యక్రమంపై అర్జీదారుల అసంతృప్తి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:**ఫిబ్రవరి 3 వతేదీన ఇందిరానగర్ గ్రామ సచివాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఇందిరా నగర్ గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై సుమారుగా 30 వినతిప త్రాలు ఒకే అంశానికి సంబందించి దరఖాస్తు చేసుకన్నారు. ఇందిరా నగర్ పంచాయతీ నిధులు దుర్వినియోగంపై ప్రత్యేక అధికారి గూడూరు డివిల్పిఓ విచారణ జరిపి,నివేదికను జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంకు అందజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు నెంబర్ 423,పి ఆర్ అండ్ ఆర్ డి : తేది 30-10-2013 నిబంధనలు ప్రకారం పంచాయతీ కార్యదర్శులు నిబంధనలు పాటించలేదని తెలిపి ఉన్నారు. దీనిపై తగు చర్యలు తీసుకుని,నిధులు రికవరీ చేయాలని కోరారు. దీనిపై స్పందించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి లిఖిత పూర్వకముగా, తపాల ద్వారా పంపిన సమాధానంపై అర్జీదారులు తీవ్ర అసంతృప్తి చెందారు. నివేదిక జిల్లా అధికారులకు సుమారుగా 45 రోజులకు పైగా గడుస్తున్నా, చర్యలు చేపట్టక పోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు నిబంధనలకు విరుద్ధంగా నడచుకుంటే,ఒక్క పంచాయతీ కార్యదర్శికి మాత్రమే షోకాజు నోటీసు ఇవ్వడంపై న్యాయస్థానంను ఆశ్రయించే ఆలోచన అర్జీదారులు ఉన్నట్టు తెలిపారు. ఇందులో జిల్లా పంచాయతీ అధికారి రాజశేఖర్ రెడ్డి తీరుపై కూడా అర్జీదారులు అసంతృప్తిని వ్యక్తపరస్తూ,జిల్లా కలె క్టర్ ను కలవనున్నారని అర్జీ దారులు తెలి పారు.

### బిజెపి నేత కోలా ఆనంద్ గెలుపు కోరుతూ
## వాడవాడలా బీజేపీ నేతలు ప్రచారం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ శ్రీకోలా ఆనంద్ కుమార్ సూచనలతో శ్రీకాళహస్తి పట్టణం భాస్కర పేట 100 పోలింగ్ బూతులో పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో బీజేపీ నేతలతో కలిసి గడపగడపకు వెళ్లి ఓటర్లకు కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోదీ సంక్షేమ పథకాలను గురించి తెలియ చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ సార్వత్రిక ఎన్నికల లో ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో విజయం మాదే అంటూ కమల నాథులు ఓటర్ చుట్టూ తిరుగుతూ కమలం గుర్తుకు ఓటు వేసి, అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్క ఓటరు గుర్తించి దేశం కోసం మరొక్కమారు నరేంద్రమోదీ కోసం - శ్రీకాళహస్తి అభివృద్ధి కోసం ఒక్కసారి కోలా ఆనంద్ కుమార్ కోసం భారతీయ జనతా పార్టీని ఆశీర్వదించి కమలం గుర్తుకే మీ అమూల్యమైన ఓటును వేసుకుని దేశం కోసం, శ్రీకాళహస్తి నియోజకవర్గం కోసం ప్రతి ఓటరు కృషి చేయాలని బీజేపీ నేతలు ఓటర్లను కోరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని ప్రజలు మార్పుకోరుతున్నారని బీజేపీ నేత పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, ఓబీసీమోర్చా పట్టణ అధ్యక్షులు కన్నా వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు లింగాబత్తిన గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దు వాసు యాదవ్, బీజేపీ సీనియర్ నేతలు జీవి ఆమర్నాథ్, ఇమ్మిడిశెట్టి మోహన్ రావు, యువమోర్చా సింగమాల కుమార్, గిరిధర్ సాయి, నాని తదితరులు పాల్గొన్నాం

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో శ్రీ సిటీ చిన్మయ విద్యాలయం విద్యార్థులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి శ్రీసిటీ చిన్మయ విద్యాలయ విద్యార్థులు విచ్చేశారు, వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దర్శనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపు లేదు

### జస్టిస్ సీవీ నాగార్జున రెడ




**తిరుపతి ,మేజర్‌న్యూస్:**విద్యుత్ టారిఫ్ ను పెంచడం లేదని లేదని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏపీఈఆర్‌సీ) చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి తెలిపారు.మంగళవారం రాష్ట్ర సలహా కమిటీ సమావేశం అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జస్టిస్ సివి నాగార్జున రెడ్డి మాట్లాడారు. విద్యుత్ టారిఫ్ అంశాలపై వర్చువల్ విధానంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించామని, ఇందులో ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించామన్నారు. ఆ తర్వాత వివిధ వర్గాలకు సంబంధించిన విద్యుత్ ఛార్జీలను పెంచకూడదని నిర్ణయించినట్లు తెలిపారు.ఇక, రైల్వేకు విద్యుత్ టారీఫ్ ను పెంచనున్నట్లు ఆయన తెలిపారు. రైల్వేకు విద్యుత్ ఛార్జీల పెంపు వల్ల ఏటా రూ.100 కోట్ల భారం ఉండవచ్చని పేర్కొన్నారు.రూ. 3,500 కోట్ల వ్యయంతో విద్యుత్ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను ఆధునీకరించేందుకు ప్రసార నష్టాన్ని తగ్గించడానికి, ఓవర్‌లోడ్ సమస్యలను నివారించడానికి అవసరమైన పనులను చేపట్టడం జరుగుతుందని వరించారు.ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వ్యవసాయానికి 9 గంటల పగటిపూట విద్యుత్ సరఫరాలో ఎలాంటి మార్పు ఉండదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్, పి. వెంకట రామా రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి కె. సంతోష రావు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు..

**బాగా చదవాలి నోట్ పుస్తకాల కిట్ల ను పంపిణీ చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**-తల్లిదండ్రులతో పాటు కిట్లు అందుకున్న విద్యార్థులు.**



**తిరుచానూరు (మేజర్ న్యూస్)** :ఉజ్వల భవిష్యత్తును రూపొందించడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. తిరుచానూరులో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో తుడా చైర్మన్ చంద్రగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మంగళవారం 'బాగా చదవాలి' అనే నోట్ పుస్తకాల కిట్టును పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో మనిషికి తిండి, బట్ట, వసతితో పాటు విద్య అత్యంత ఆవశ్యకమని తెలిపారు. వాతావరణంలో మార్పులు, కోవిడ్ -19 మహమ్మారి, కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అనేక కారణాల వల్ల విద్యా రంగంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. వేగంగా మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఆరోగ్యకరమైన ఆలోచనలను పెంపొందించడం, అభిజ్ఞా సామర్థ్యాలను అభివృద్ధి చేయడం, అవసరమైన నైపుణ్యాలను అందించడం, మంచి మానవులుగా తీర్చిదిద్దడానికి నాణ్యమైన విద్య అవసరమన్నారు. నాణ్యమైన విద్యను ప్రతి ఒక్కరికీ అందించేందుకు సీఎం జగనన్న సంకల్పించారని వివరించారు.మన ప్రభుత్వం అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్ మెంట్, విద్యా దీవెన, విద్యా కానుక వంటి పథకాలతో పాటు అంగన్వాడీ కేంద్రాల ఆధునీకరణతో చిన్నప్పటి నుంచి విద్య పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గంలో విద్యార్థులకు ఇతోధికంగా సాయం అందించాలని సంకల్పించి పుస్తకాల పంపిణీ చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ ప్రక్రియ దశాబ్ద కాలంగా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు సర్పంచ్ కే.రామచంద్ర రెడ్డి, పరాసేశ్వర స్వామి ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీలు నరేష్ రెడ్డి శేఖర్ రెడ్డి వార్డు మెంబర్లు మునీంద్ర రాయల్ ఆర్ ఆర్ యూత్ వాసు,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# జేఈఈ మెయిన్స్‌లో
# శ్రీ వివేకానంద పీఎస్ఎన్ విద్యార్థుల విజయ దుందుభి

### కళాశాల కరస్పాండెంట్ సత్యన్నారాయణ



అభినందిస్తున్న
కళాశాల కరస్పాండెంట్ సత్యనారాయణ,అధ్యాపకులు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎన్‌టిఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో నగరం లోని స్థానిక పీఎస్ఎన్ శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించరని కళాశాల కరస్పాండెంట్ పి.సత్యన్నారాయణ, ప్రిన్సిపాల్ నాగరాజ తెలిపారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించిన పి చరిత్ చౌదరి అప్లికేషన్ నెంబర్ 240310428594, 99.17 శాతం మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానం నిలిచిన విద్యార్థిని కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం మంగళవారం స్థానిక కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లా డుతూ తమ కళాశాలలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు చక్కటి బాటలు వేస్తూ పి ఎస్ ఎన్ వివేకానంద జూనియర్ కళాశాల చిత్తూరు నగరంలో తనదైన ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చి దిద్దుతోందని కళాశాల కరస్పాండెంట్ తెలిపారు. తమ కళాశాలలో 2024 జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 47 మంది విద్యార్థులు 80 శాతం పై సాధించారని మొదటి స్థానంలో చరిత్ చౌదరి 99.17 సాధిం చగా, రిత్విక్ రాజ్ 97.32, నిహిత్ 96.59, ప్రీతి 96.12, చందన 95.01, మహమ్మద్ సఫ్వాన్ 94.58, పవన్ 94.24, తేజ సాయి 94.09, సింధు 93.44, రిషికేశ్ రామ్ 92.21, తారా చంద్ర చౌదరి 91.79, దుర్గా ప్రసన్న 91.05, చాందిని 90.77, సంతోష్ చౌదరి 89.96, మౌనిక 89.55 శాతం ర్యాంకులు సాధించారని కళాశాల వ్యవస్థాపకులు సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నాగరాజు తెలిపారు.

## ఐఐటి - జేఈఈ మెయిన్స్‌లో
# శ్రీ వివేకానంద విద్యార్థుల విజయ కేతనం



### కళాశాల కరస్పాండెంట్ సత్యన్నారాయణ



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**మంగళ వారం విడుదలైన ఐ ఐ టి - జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో నగరం లోని స్థానిక కొంగారెడ్డిపల్లి నందుగల శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల కోడ్ నంబర్ 09190 విద్యార్థులు విజయ కేతనం ఎగురవేశారని కళాశాల కరస్పాండెంట్లు మహేంద్ర కుమార్, భాస్కర్ నాయుడు తెలియజేశారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఎస్ సిద్ధార్థ్. 99.27 సాధించి ప్రథమ స్థానంలో నిలవగా నయన 97.31, భరద్వాజ్ 95.99, మోనిషా 90.94, తరుణ్ కుమార్ 88.74, ఊహ ప్రియా రెడ్డి 86.86, కోటేంద్ర 85.71, జోష్ణవి 83.57 శాతం సాధించారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు చక్కటి బాటలు వేస్తూ శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల 09190 చిత్తూరు నగరంలో తనదైన ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకొని విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతోందని కళాశాల తెలిపారు.

# టీటీడీ విద్యాసంస్థల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జేఈవో వీరబ్రహ్మం తిరుపతి

**ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో ఈ విద్యా సంవత్స రంలో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు కార్యాచరణ రూపొందించాలని జేఈవో వీరబ్రహ్మం ఆదేశించారు. టీటీడీ పరిపాలన భవనంలో విద్యాసంస్థలపై మంగళవారం ఆయన సమీక్షించారు. వీరబ్రహ్మం మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించడం ద్వారా లభించే విద్యావకాశాల గురించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. డీఈవో డాక్టర్ భాస్కర్ రెడ్డికి చాలా అనుభవం ఉందని, ఆయన సూచనలతో విద్యాసంస్థలను అభివృద్ధికి పని చేయాలని కోరారు. అనంతరం జూనియర్ కళాశాలల ప్రధానోపాధ్యాయులు జేఈవో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.

# 16న అమ్మవారి ఆలయంలో రథసప్తమి వేడుకలు

**- ఒకే రోజు ఏడు వాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు**

**- అదే రోజు ఆలయంలో ఆర్జిత సేవలు రద్దు చేసిన టీటీడీ**

**(తిరుచానూరు, మేజర్ న్యూస్)** : సూర్య జయంతి సందర్భంగాఈనెల 16వ తేది తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఒకే రోజు ఏడు వాహన సేవలపై విహరిస్తూ భక్తులకు శ్రీపద్మావతి అమ్మవారు దర్శనమివ్వనున్నారు. మినీ బ్రహ్మోత్సవాలుగా పిలిచే ఈ రథసప్తమి వేడుకలలో అమ్మవారి దర్శనం కోసం భక్తులు అశేషంగా తరలి రానున్నారు. ఆరోజు ఉదయం 7.15 నుండి 8.15 గంటల వరకు సూర్యప్రభ వాహనం, ఉదయం 8.45 నుండి 9.45 గంటల వరకు హంస వాహనం, ఉదయం 10.15 నుండి 11.15 గంటల వరకు అశ్వ వాహనం, ఉదయం 11.45 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు గరుడ వాహనంపై విహరించి అమ్మవారు భక్తులను కటాక్షించనున్నారు. మధ్యాహ్నం 1.15 నుండి 2.15 గంటల వరకు చిన్నశేష వాహనం, సాయంత్రం 6 నుండి రాత్రి 7 గంటల వరకు చంద్రప్రభ వాహనం, రాత్రి 8.30 నుండి 9.30 గంటల వరకు గజ వాహనంపై దర్శనమి స్తారు.కాగా మధ్యాహ్నం 3.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలోని శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో నిర్వహించే అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, ఆర్జిత కల్యాణోత్సవం, కుంకుమార్చన, బ్రేక్ దర్శనం, ఊంజలసేవ, వేదాశీర్వచనం సేవలను టీటీడీ రద్దు చేసింది.తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో ఉదయం 6 నుండి 7 గంటల వరకు స్వామివారు అశ్వవాహనాన్ని అధిష్టించి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## జేఈఈ మెయిన్స్ సీజన్-1 లో శ్రీకాళహస్తి ఎంజిఎం జూనియర్ కాలేజ్ విద్యార్థులు

### ఎంజీఎం కాలేజీ కరస్పాండెంట్ గుడ్లూరు మయూర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి పట్టణం ఎంజీఎం కాలేజీ విద్యార్థులు జనవరి నిర్వహించిన జాతీయస్థాయి జేఈఈ మెయిన్స్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో 2024 సెషన్ -1 లో నాట ఫలితాల్లో అత్యధిక పర్సంటైల్ సాధించి శ్రీకాళహస్తి పట్టణంలో మొదటి స్థానం సంపాదించారు. వి.వినయ్ 94.3 6675, ఎస్. యుగంధర్ రెడ్డి 91.933929, బీ.మేఘన 80.557766 వారితో పాటు ఆర్.వినీషా, భాగ్యశ్రీ, కె. హేమంత్, బి.ముని సాయి కుమారి అర్హత సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను వారికి సహకరించిన అధ్యాపకులను డైరెక్టర్ గుడ్లూరు మయూర్, ప్రిన్సిపల్ వి.ఎస్ రత్నం విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు.



## ఎమ్మెల్సీ ఏసుపాదంకు ఘనంగా సన్మానం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** జిల్లాలోని వడ్డెర సంఘం కార్యాలయంలో డివియస్.మణి ఆద్వర్యంలో సన్మాన సభ ఏర్పాటు చేసి, దుశ్సాలువతో సత్కరించారు. జిల్లా లోని వడ్డెర సంఘ సభ్యులు సుదర్శన్, పెద్దన్న(కుప్పం), మనోహర్, మొగిలీశ్వర, ఉదయ వరలక్ష్మి, శేఖర్ (మల్లకుప్పం), శ్రీని వాసులు పా ల్గొన్నారు. ప్రత్యేకంగా చౌడేపల్లి మండలం, ఆర్‌ఆర్ కాలనీ చెందిన నడిపి రెడ్డెప్ప తన సంఘ ఆద్వర్యంలో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఐరాల మండలంలో రెండు టిడిపి వర్గాల మధ్య అధిపత్యపోరు

### - ఇరువర్గాల మధ్య ఘర్షణ

**ఐరాల, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, పూతలపట్టులో టీడీపీకి చెందిన రెండు వర్గాల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోంది. ఈ క్రమంలో ఓ వర్గం మరో వర్గం పై దాడికి తెగబడి నట్లు తెలిసింది. పూతలపట్టు, ఐరాల మండలంలోని తెలుగుదేశం పార్టీలో రెండు వర్గాలు మధ్య ఘర్షణ జరిగినట్లు సమాచారం. ఇందులో ఒక వర్గం, వేదగిరివారి పల్లికి చెందిన అరుణ్ నాయుడు పై రెండో వర్గం నేతలు దాడి చేసీనట్లు తెలిసింది.. సోమవారం రాత్రి ఓ డాబాలో ఉన్న అరుణ్ నాయుడు పై గిరిధర్ నాయుడు వర్గీయులు విచక్షణ రహితంగా దాడిచేసి తీవ్రంగా గాయపరిచారాని వేదగిరి వారిపల్లి కిచెందిన అరుణ్ నాయుడు వర్గీయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జీడీ నెల్లూరులో జరిగిన చంద్రబాబు సభకు అరుణ్ నాయుడు వాహనాలు సమకూర్చాడని, మండల పార్టీ అధ్యక్షుడు గిరిధర్ నాయుడు, అరుణ్ పై వాగ్వాదానికి దిగినట్లు వారు తెలిపారు..అంతు చూస్తానని గతంలో బెదిరించాడు.తనకు తెలీకుండా జనసమీకరణ, వాహనాలు ఎలా సమకూర్చుతావు అంటూ అరుణ్ నాయుడు పై గిరిధర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశాడని అరుణ్ నాయుడు వర్గీయులు చెప్పారు. ఈ క్రమంలోనే రాత్రి అరుణ్ నాయుడు డాబాలో ఉన్న సమయంలో దాడి చేయడంతో తీవ్రగాయాలకు గురయ్యాడు.వైద్య సేవలు నిమ్మితం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించి, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని అరుణ్ నాయుడు వర్గీయులు ఆరోపిస్తున్నారు.

## జేఈఈ మెయిన్స్ జిల్లా టాపర్గా కుప్పం శ్రీ దీక్షిత

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో జిల్లా టాపర్‌గా కుప్పం శ్రీ దీక్షిత పరీక్షల్లో మంచి ప్రతిభతో ఫలితాలలో 75.79% సాధించి కళాశాల పేరును నిలబెట్టిందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కే బాలసుబ్రహ్మణ్యం రాజు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపీసీ ఇంగ్లీష్ మీడియం విద్యనుపేస్తున్న విద్యార్థిని కుప్పం శ్రీ దీక్షిత ఇటీవల జరిగిన జేఈఈ మెయిన్స్ పరీక్ష నందు వాటి ఫలితాలలో 75.79శాతం పర్సంటేజ్ సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ కె బాలసుబ్రమణ్యం రాజు విద్యార్థిని అభినందించారు. అలాగే శ్రీ దీక్షిత మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షా



ఫలితాలలో 470 మార్కులకు గాను 459 మార్కులు సాధించి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి స్థానాన్ని కైవసం (జిల్లా టాపర్ )చేసుకున్నందుకు గాను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విధితోపాటు పోటీ పరీక్షల్లో కూడా తమ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరిస్తున్నారని రాబోవు విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తయిన విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి వారి యొక్క ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాల్సిందిగా తల్లిదండ్రులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.